జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 15 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 219 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: అమావస్య - 21:20:56 వరకు నక్షత్రంహస్త - 21:42:57 వరకు కరణంచతుష్పాద - 09:25:49 వరకు, నాగవ - 21:20:56 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 22:01:52 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

### ఐరాస పక్షపాత ధోరణి అవలంభిస్తోంది

**రాజకీయ ప్రేరేపిత విమర్శలు మానుకోవాలి**

**ఐక్యరాజ్యసమి సర్వసభ్య భేటీలో భారత్ హితవు**

న్యూఢిల్లీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల యంత్రాంగాలు పక్షపాత ధోరణిని, రాజకీయ ప్రేరేపిత విమర్శలను మానుకోవాలని భారత్ కోరింది. ఆయా దేశాల సాంస్కృతిక, చారిత్రక నేపథ్యాలను గౌరవించాలని సూచించింది. ఎటువంటి పక్షపాతం, ద్వంద్వ ప్రమాణాలు లేకుండా అందరి మానవ హక్కులను ముందుకు తీసుకెళ్లడానికి న్యూదిల్లీ

మిగతా 2లో..

### చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**నష్టాలపై కేంద్రం అధ్యయన కమిటీ ఏర్పాటు**

న్యూఢిల్లీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): చెరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన సిఫార్సులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. నీతి ఆయోగ్ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ రమేశ్ చంద్ర ఈ

మిగతా 2లో..




# పెట్టుబడులు పెట్టండి

- మీ పెట్టుబడులకు మా పూర్తి భద్రత
- పరిశ్రమలకు సత్వర అనుమతులు
- ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం
- మా ప్రభుత్వానికి నో పాలసీ పెరాలసిస్
- ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీ
- ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం
- మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం
- గ్లోబల్ స్థాయికి రాష్ట్ర పారిశ్రామికవేత్తలు
- పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ హామీ
- హైటెక్స్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్

హైదారాబాద్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2034 నాటికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. 2047 నాటికి భారత్ స్వాతంత్ర్యం సాధించి 100 ఏళ్లు పూర్తిచేసుకోనుందని సీఎం రేవంత్ గుర్తుచేశారు.

మిగతా 2లో..



"దేశ, విదేశాల నుంచి వస్తున్న పెట్టుబడుల ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తున్నాం. సత్య నాదెళ్ల లాంటి వారు గ్లోబల్ కంపెనీలకు సీఈవోలుగా అత్యున్నత సేవలు అందిస్తున్నారు. కానీ వారు ఆ సంస్థలకు యజమానులు



కారు. బహుళజాతి కంపెనీలకు సేవలందించే స్థాయి నుంచి మన యువత సంస్థలను స్థాపించి యజమానులుగా ఎదగాలి. స్టైరూట్ తరహాలో మన రాష్ట్రం నుంచి మరిన్ని స్టార్టప్ కంపెనీలు పుట్టుకు రావాలి"

**- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి**

అధికారుల తీరు

# మారడం లేదు

- పదేపదే చెప్పినా పరిస్థితి మారలేదు
- నిర్లక్ష్యం చేస్తే వ్వారిని సస్పెండ్ చేస్తా
- సరఫరా సాఫీగా సాగేలా చర్యలుండాలి
- పంటలు ఎండకుండా సరఫరా చేయాలి
- ఎల్‌నినోపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఆగ్రహం
- ఎల్‌నినో, కరవు పరిస్థితులపై సమీక్ష
- వర్షాభావ పరిస్థితులపై తగు సూచనలు

హైదారాబాద్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): తెలంగాణలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పనితీరుపై ఆయన నిప్పులు చెరిగారు. ఎన్నిసార్లు ఆదేశాలు ఇచ్చినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సీఎం, అధికారులు తమ తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని, ఉన్నతస్థాయి అధికారులను సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడబోనని గట్టి హెచ్చరిక జారీ చేశారు. బుధవారం విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. భవిష్యత్తులో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ, ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు పూర్తిస్థాయిలో లింకేజీలు ఉన్నప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి ఆశించిన

మిగతా 2లో..

## 78 రోజుల వేతనం బోనస్!

**రైల్వే ఉద్యోగులకు దీపావళి కానుక**

**11,40,770 మంది ఉద్యోగులకు బోనస్**

**కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**



న్యూఢిల్లీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): కేంద్ర మంత్రివర్గం బుధవారం మూడు కీలక నిర్ణయాలను ప్రకటించింది. పండుగల సీజన్‌కు ముందు రైల్వే ఉద్యోగులకు ఒక ముఖ్యమైన కానుకను ప్రకటించడం కూడా ఈ నిర్ణయాలలో ఒకటి. ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగులకు పండగ కానుకను అందించారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. సుమారు 11,40,770 మంది రైల్వే ఉద్యోగులకు 78 రోజుల పనితీరు ఆధారిత బోనస్‌ను ఆమోదించినట్లు వెల్లడించారు. పగలు, రాత్రి అవిశ్రాంతంగా పనిచేసే కష్టజీవులైన రైల్వే ఉద్యోగులకు

మిగతా 2లో..

## రికార్డు స్థాయిలో ట్రాఫిక్ ఉల్లంఘనలు

**32 నెలల్లో 3.77 కోట్ల కేసులు నమోదు**

**భారీ స్థాయిలో పెండింగ్‌లో చలాన్లు**



హైదారాబాద్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): తెలంగాణలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గత 32 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 3 కోట్ల 77 లక్షల ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజూ వేలాది సంఖ్యలో కేసులు నమోదవుతున్నప్పటికీ వాహనదారుల ప్రవర్తనలో

మిగతా 12లో..

## స్టార్‌లింక్ గొర్రె తోలుతో ఉన్న తోడేలు

**స్టార్‌లింక్‌తో దేశభద్రతకు ముప్పు**

**కుట్నీతి సంచలన నివేదిక విడుదల**




న్యూఢిల్లీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ పట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలని దిల్లీకి చెందిన థింక్ ట్యాంక్ కుట్నీతి ఫౌండేషన్ హెచ్చరించింది. దీని విషయంలో భారత్ కచ్చితంగా రక్షణాత్మక విధానాన్ని అవలంబించాలని సూచించింది. భారతదేశంలో కమర్షియల్ శాటిలైట్ కమ్యునికేషన్ అంశంపై ప్రస్తుతం తీవ్రమైన చర్చ జరుగుతోంది. స్పేస్ ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్, తమ స్టార్‌లింక్‌కు రావాల్సిన లైసెన్సులను భారత్ లోని కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. ఒకవేళ లైసెన్సులు వస్తే, ఇంటర్నెట్ సౌకర్యం లేని వెనుకబడిన ప్రాంతాలకు స్టార్‌లింక్ సేవలు అందిస్తుందని, తాము పరోపకార దృక్పథంతో పనిచేస్తామన్నారు. అయితే ఆయన ఆరోపణలను భారత సమాచార, ప్రసార

మిగతా 12లో..



వాటాలు కుదరకే

# నైనీ టెండర్ల రద్దు

- టెండర్లలో10 వేల కోట్ల స్కామ్ జరిగింది
- కుంభకోణంపై కేంద్రాని విచారణ కోరాం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశాం
- సింగరేణిని దివాళా తీయించే కుట్ర
- సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు
- కుంభకోణాలు వారే బయటపెట్టుకుంటున్నారు
- సింగరేణి లాభాల్లో 6,317 కోట్లు మింగేశారు
- వాటాలను కొట్టేసిన కొడంగల్ కొండచిలువ
- కార్మికుల సొమ్ము దాచిపెట్టి దోచుకుంటోంది
- రాష్ట్ర ప్రభుత్వంపై మాజీమంత్రి కేటీఆర్ ఫైర్
- గోదావరిఖనిలో బీఆర్ఎస్ సింగరేణి కార్మిక గర్జన



హైదారాబాద్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): సింగరేణిని దివాళా తీయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జన పాల్గొన్న కేటీఆర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. సింగరేణికి రావాల్సిన నైనీ బొగ్గుగనిలో వాటాలు కుదరక కుంభకోణాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినా

మిగతా 12లో..

## ఇంటికి అదనంగా 72,000 ఆర్థిక సాయం!

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తీపికబురు..**

**ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో అనుసంధానం**

హైదారాబాద్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): తెలంగాణలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇళ్ల' పథకానికి సంబంధించి మరో కీలక నిర్ణయం వెలువడింది. ఈ స్కీమ్‌ను కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన రూరల్ పోర్టల్‌తో అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా లబ్ధిదారులకు అదనపు ఆర్థిక భరోసా లభించనుంది. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద తెలంగాణకు

మిగతా 2లో..



పేదలు నివసించే ప్రాంతాల్లోనే

## ఇందిరమ్మ ఇండ్లు

**మొదటి విడతలో లక్ష ఇళ్ల నిర్మాణం చేపడుతాం**

**ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన**

హైదారాబాద్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా

మిగతా 2లో..

# సంపాదకీయం

## అట్టుడుకుతున్న పశ్చిమాసియా!

యుద్ధ అగ్నికీలలు ఎంత ఆర్పినా ఆరని స్థితికి చేరాయి. పలు దేశాల మధ్య నెలకొన్న వివాదాల మధ్య యుద్ధం అనివార్యం కాగా ఆ మంటలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. తాజాగా సౌదీ అరేబియాపై హూతీ రెబల్స్ దాడులు ఆగడం లేదు. సౌదీలోని ప్రధాన విమానాశ్రయాలపై వరుస దాడులు చేస్తోన్న హూతీలు, తాజాగా దమ్మామ్‌లోని కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై క్షిపణులతో విరుచుకుపడ్డారు. పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. సౌదీ అరేబియా, యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఘర్షణలు మరింత ముదిరాయి. సౌదీ రాజధాని రియాద్‌ను లక్ష్యంగా చేసుకుని హౌతీలు వరుసగా మూడో రోజు క్షిపణి దాడులకు పాల్పడింది. మరోవైపు, యెమెన్ రాజధాని సనాలోని చమురు సంస్థలను లక్ష్యంగా చేసుకుని సౌదీ నేతృత్వంలోని కూటమి వైమానిక దాడులు జరిపాయి. ఈ పరిణామాలతో ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొంది. యెమెన్‌లోని సనాలో చమురు సంస్థలను లక్ష్యంగా చేసుకుని సౌదీ కూటమి జరిపిన వైమానిక దాడులతో ఆ ప్రాంతంలో దట్టమైన నల్లటి పొగ ఆకాశంలోకి ఎగసిపడింది. అయితే, ఈ దాడుల కారణంగా చమురు నిల్వలకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని హౌతీలు ప్రకటించారు. దాడుల్లో జరిగిన నష్టం, ఇతర వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు, సౌదీ రాజధాని రియాద్‌పై హౌతీలు వరుసగా మూడో రోజు క్షిపణి దాడులకు పాల్పడినట్లు సమాచారం. అయితే, హౌతీలు ప్రయోగించిన క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకుని కూల్చివేశాయని సౌదీ కూటమి వెల్లడించింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు 14 మంది మరణించినట్లు సమాచారం. భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని శనివారం వరకు మూసివేసినట్లు సమాచారం. అలాగే, భద్రతా కారణాలతో పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ప్రయాణికులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. విమానాశ్రయం పునఃప్రారంభం, విమాన సర్వీసుల పునరుద్ధరణపై అధికారిక ప్రకటనలు కీలకంగా మారాయి. సౌదీ అరేబియాలోని చమురు కేంద్రాలు, విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుంటామని హౌతీలు హెచ్చరించినట్లు సమాచారం. ఈ ఘర్షణల్లో అమెరికా జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ వివాదం సౌదీ అరేబియా, యెమెన్‌లకే పరిమితం కాకుండా మరింత విస్తరించే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఎర్ర సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌తో అనుసంధానించే కీలకమైన బాబ్ ఎల్-మండెబ్ జలసంధి సమీపంలోనూ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ సముద్ర వాణిజ్యానికి ఈ జలసంధి ఎంతో కీలకం. ఇక్కడ పరిస్థితులు మరింత దిగజారితే నౌకాయానం, చమురు రవాణా, ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంది. మొత్తంగా, రియాద్‌పై క్షిపణి దాడులు, సనాలో చమురు సంస్థలపై వైమానిక దాడులు, అంతర్జాతీయ విమానాల రద్దు, కీలక సముద్ర మార్గం వద్ద ఉద్రిక్తతలు పశ్చిమాసియా పరిస్థితులను మరింత సంక్లిష్టంగా మార్చాయి. ఇరు పక్షాల మధ్య ఘర్షణలు కొనసాగితే ప్రాంతీయ భద్రతతో పాటు ప్రపంచ ఇంధన సరఫరాలపైనా ప్రభావం పడే అవకాశం ఉంది. కాగా వరుస దాడులకు పాల్పడుతుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. హూతీలు చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారని, వారి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. హూతీలపై అమెరికా ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ, వారు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అమెరికా మధ్యంతర ఎన్నికల నేపథ్యంలోనే హూతీల దాడులు పెరిగాయా? అని విలేకరులు ప్రశ్నించగా, ఎన్నికలపై ఈ పరిణామాల ప్రభావం ఎలా ఉంటుందో తనకు తెలియదని చెప్పారు. ఆ అంశాన్ని తాను పరిగణనలోకి తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యంపై ట్రంప్ మరోసారి తన వైఖరిని పునరుద్ఘాటించారు. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదని, ఆ దేశం అణుబాంబును తయారు చేసుకోకుండా చూస్తామని వ్యాఖ్యానించారు. అదే సమయంలో హూతీల దాడులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సౌదీ అరేబియాలోని కీలక విమానాశ్రయాలపై ఇటీవల దాడులు జరగడం ప్రాంతీయ భద్రతపై ఆందోళనలను పెంచింది. ముఖ్యంగా రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకున్న దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో హూతీలకు వ్యతిరేకంగా సౌదీ అరేబియా చేపట్టే సైనిక చర్యల్లో అమెరికా తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా శనివారం వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడిన ట్రంప్, రియాద్ విమానాశ్రయంపై జరిగిన తాజా దాడి గురించి తమకు సమాచారం అందిందని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు పరిస్థితులను సమీక్షిస్తామని చెప్పారు. అయితే అమెరికా ఎలాంటి చర్యలు చేపడుతుందనే విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. దీంతో అమెరికా నేరుగా సైనిక చర్యలకు దిగుతుందా? లేక సౌదీకి ఇతర మార్గాల్లో సహకరిస్తుందా? అనేది వేచి చూడాలి. ఒకవేళ ఈ పరిణామాలపై ట్రంప్ జోక్యం చేసుకొని సామరస్య వాతావరణం తీసుకువస్తే మంచిదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




# పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రాల సహకారం అవసరమన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని, అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతోనే 2025లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. చార్మినార్ తర్వాత హైదరాబాద్‌లో వ్యాపార అభివృద్ధికి హైటెక్ సిటీ మరో కీలక కేంద్రంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టి అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. నూతన పారిశ్రామిక విధానంలో భాగస్వాములు కావాలని వ్యాపారవేత్తలకు పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకమని సీఎం అన్నారు. తెలంగాణలో మహిళలకు రూ.61 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలో మహిళలను యజమానులుగా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. యువతతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సూచించారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని, మంచి విధానాలను కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసి కట్టుగా ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టే యువ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పలుకుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, రాయితీలు, ప్రోత్సాహకాలతో సమగ్ర విధానం రూపొందించిందన్నారు. తెలంగాణను మూడు ఎకనామిక్ జోన్లుగా అర్బన్, పెరి-అర్బన్, రూరల్ విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. సర్వీస్, తయారీ, వ్యవసాయ రంగాలకు సమప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ జనాభాలో రాష్ట్ర వాటా 2.5 శాతమే అయినా జీడీపీలో 5 శాతం తెలంగాణ నుంచే అందిస్తున్నామని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెట్టుబడులు, కచ్చితమైన ప్రణాళికలు, పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాల సాధన సాధ్యమని సీఎం పేర్కొన్నారు. వ్యక్తులుగా కంటే అందరూ ఒక కమ్యూనిటీగా ఏకమైతేనే యువతకు మరింత బలమని అభిప్రాయపడ్డారు. మహిళల భాగస్వామ్యం ఉన్నప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం మాత్రమే కాకుండా ఆ సంస్థకు 1,000 బస్సులను అద్దెకు ఇచ్చే యజమానులుగా మహిళా సంఘాలు ఎదిగాయన్నారు. కార్పొరేట్ దిగ్గజాలకు ధీటుగా మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి, జెన్‌కోకు సరఫరా చేస్తున్నారన్నారు. ప్రతి జిల్లాలోనూ మహిళా సంఘాలకు భూములు కేటాయించి, పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించామన్నారు. శిల్పారామం వద్ద 3.5 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ల ఏర్పాటు అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్‌కు వేదిక అని రేవంత్ రెడ్డి తెలిపారు. యువతతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలను కూడా సమాఖ్య ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం పరంగా పూర్తి మద్దతిస్తామని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో రాజకీయాలకు తావులేదన్నారు. గత 30 ఏళ్లుగా ఉన్న మంచి విధానాలను తమ ప్రభుత్వం మార్చలేదని గుర్తుచేశారు. 'తెలంగాణలో మీ పెట్టుబడులకు పూర్తి భద్రత, లాభం, సత్వర అనుమతులు ఉంటాయి రండి మాతో కలిసి ఎదగండి' అని పారిశ్రామిక వేత్తలకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



అధికారుల తీరు

# మారడం లేదు

మొదటిపేజీ తరువాయి..

స్థాయిలో ఎందుకు జరగడం లేదని నిలదీశారు. "పదేపదే చెప్పినా మీలో చలనం రావడం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? ఇదే నిర్లక్ష్యం కొనసాగితే ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ చీఫ్ సెక్రటరీ), జెన్‌కో సీఎండీ సహా ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. విద్యుత్ కోతలకు గల కారణాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని, సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మేయర్ల ప్రతినిధి బృందం కలిసింది. ఈ సమావేశంలో తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా హెల్త్‌కేర్, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, పరిశోధన, తయారీ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం వారికి వివరించారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వ్యాపార అనుకూల వాతావరణం ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా "యూకే-ఇండియా సీఈటీఏ అండ్ రీజనల్ సినర్జీస్" అనే అంశంపై యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన నివేదికను సీఎం ఆవిష్కరించారు. అనంతరం, డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026"కు హాజరు కావాల్సిందిగా యూకే ప్రతినిధులను ఆయన సాదరంగా ఆహ్వానించారు.



పేదలు నివసించే ప్రాంతాల్లోనే

# ఇందిరమ్మ ఇండ్లు



మొదటిపేజీ తరువాయి..

ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానం చూస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి అన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారికి తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు.

## నార్లాపూర్ రిజర్వాయర్లలోకి నీటి విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లాలో నార్లాపూర్ పంప్ హౌస్‌లో రెండో పంపును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. రెండు బాహుబలి మోటార్లతో నార్లాపూర్ రిజర్వాయర్లలోకి నీటి ఎత్తిపోత ప్రారంభమైంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలలోని కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేసి బాహుబలి పంప్‌లను ప్రారంభించారు. దక్షిణ తెలంగాణకు సాగునీరందించే లక్ష్యంతో చేపట్టిన కీలకమైన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక ఘట్టం ఆవిష్కృతం అయింది. ప్రాజెక్టులోని తొలి పంప్ హౌస్‌లోని 2 బాహుబలి మోటార్లను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారికంగా ప్రారంభించారు. శ్రీశైలంలో నీటి మట్టం రోజురోజుకు పడిపోతుండటంతో నార్లాపూర్‌లో నీటిని ఎత్తిపోసి నిల్వ చేసేందుకు పాలమూరు రంగారెడ్డిలోని రెండు పంపులను మంత్రి ప్రారంభించారు. దశాబ్దాలుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసులు నీటికోసం ఎన్నో కష్టాలు పడ్డారు. అనేక ఉద్యమాలు, నిరసనల ఫలితంగా తొలుత జూరాలకు అనుబంధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల కట్టాలని ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు భావించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఇక్కడ సరిపడా నీటి లభ్యత లేదనే ఉద్దేశంతో ప్రాజెక్టును శ్రీశైలం వెనక జలాలకు తరలించింది. సుమారు 50కు పైగా టీఎంసీల నీళ్లను వినియోగించుకునేలా వివిధ దశల్లో ఎత్తిపోతలు, రిజర్వాయర్లతో పనులు చేపట్టారు. బీఆర్ఎస్ హయాంలో సింహభాగం పనులు పూర్తైనా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ దీన్ని పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తోంది.

## ఇంటికి అదనంగా 72,000 ఆర్థిక సాయం!

మొదటిపేజీ తరువాయి..

మంజూరైన ఇళ్లకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఇందుకు రూ.72,000 చొప్పున సాయం అందించనుంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి తోడు, ఈ కేంద్ర నిధులు కూడా తోడవడంతో లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కలగనుంది. ఇవే కాకుండా స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణ నిధులు, ఉపాధి హామీ పథకం కింద పనిదినాల వేతనాలు కూడా అదనంగా అందనున్నాయి. ఈ పథకం ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా రెండు విడతలుగా లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. తొలి దశలో ఇప్పటికే గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న, నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల వివరాలను పీఎం ఆవాస్ యోజన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇక రెండో విడతలో గుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో జీవిస్తున్న మరో 25 వేల మంది పేదలను గుర్తించి వారి వివరాలను నమోదు చేయనున్నారు. ఈ డేటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా అదనపు ఆర్థిక సహాయం జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాయంతో పాటు కేంద్రం నుంచి అందే ఈ అదనపు నిధుల వల్ల పేదలకు ఇళ్ల నిర్మాణం మరింత సులువు కానుంది.

## 78 రోజుల వేతనం బోనస్!

మొదటిపేజీ తరువాయి..

ఈ బోనస్ ఒక దీపావళి కానుక. మనం మన కుటుంబాలతో పండుగలు జరుపుకుంటుండగా, ఈ ఉద్యోగులు పొలాల్లో, రైల్వే ట్రాక్‌లపై, ఇంజిన్ల లోపల, వర్క్‌షాపులలో 24 గంటలూ తమ అత్యుత్తమ పనితీరును కనబరుస్తూనే ఉంటారని



ఆయన అన్నారు. ఈ బోనస్ మొత్తం సుమారు రూ.2,009 కోట్లు" అని అన్నారు. అయితే ఈ బోనస్‌ను సాధారణంగా ప్రతి సంవత్సరం దుర్గా పూజ లేదా దసరా సెలవులకు ముందు రైల్వే ఉద్యోగులకు ఇస్తారు. 78 రోజుల జీతానికి సమానంగా ఉండే ఈ బోనస సుమారు 10.91 లక్షల మంది ఉద్యోగులకు ఇవ్వనున్నారు. అయితే రైల్వే ఉద్యోగులు రూ.7,000 కనీస జీతం ఆధారంగా లెక్కించిన 78 రోజుల జీతానికి సమానమైన బోనస్‌ను పొందుతారు. తత్ఫలితంగా వారు రూ.17,951 అందుకుంటారు. ఈ కనీస జీత పరిమితి 2014-15 నుండి మారలేదు. దీని ఫలితంగా ఇంకా 11 సంవత్సరాల బోనస్ మిగిలి ఉంది. పలు రైల్వే కార్మిక సంఘాలు, బోనస్ లెక్కింపు కోసం కనీస వేతన పరిమితిని రూ.7,000 నుండి కనీసం రూ.18,000కు పెంచాలని డిమాండ్ చేశాయి. దీని ఆధారంగా వారి బోనస్ మొత్తం రూ.46,184గా ఉంది.

## ఐరాస పక్షపాత ధోరణి అవలబిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. సోమవారం నాడు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (ఖచీ+ూా) మూడో కమిటీ 81వ సమావేశంలో 'మానవ హక్కుల మండలి నివేదిక' అనే అంశంపై ఇండియా తరపున భారత శాశ్వత మిషన్ ప్రథమ కార్యదర్శి అనూజ్ స్వరూప్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. మానవ హక్కుల పట్ల భారతదేశ వైఖరి బహుళత్వం, శాంతియుత సహజీవనం అనే దాని నాగరిక స్ఫూర్తిలో పాతుకుపోయిందని స్వరూప్ అన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (మానవ హక్కుల మండలి) సభ్యురాలిగా భారత్ ఎల్లప్పుడూ చర్చలు, సహకార స్ఫూర్తితో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, ప్రతి పౌరుడికి గౌరవాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు. భారత్‌లో గత దశాబ్ద కాలంలో 25కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని స్పష్టం చేశారు. దేశ సామాజిక భద్రతా వ్యవస్థ వంద కోట్ల మందికి పైగా ప్రజలకు చేరిందని తెలిపారు. ఇందులో భాగంగా 8 కోట్ల మంది పౌరులకు ఉచిత ఆహార ధాన్యాలు, 6 కోట్ల మంది పౌరులకు ఉచిత ఆరోగ్య బీమా, మహిళల కోసం 32 కోట్ల బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయించడం వంటివి ఉన్నాయన్నారు. ఇవి భారతదేశ ప్రజల కేంద్రీకృత అభివృద్ధి నమూనాకు నిదర్శనమని నొక్కి చెప్పారు. అందరి మానవ హక్కుల పరిరక్షణకు, ప్రోత్సాహానికి భారత్ కట్టుబడి ఉందన్నారు. ఐరాస భద్రతా మండలిని సమర్థవంతమైన, నిష్పాక్షికమైన, విశ్వసనీయమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు సభ్యులందరితో కలిసి భారత్ పనిచేస్తుందని వివరించారు.

అలాగే ఆదివాసీల భూములు, భూభాగాలు, సరిహద్దుల నిర్ధరణ, నమోదు, యాజమాన్య హక్కుల కల్పనపై ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక విడుదల చేసింది. అందులో ఇండియా పేరును ప్రస్తావించింది. దీన్ని స్వరూప్ తీవ్రంగా వ్యతిరేకించారు. అటవీ హక్కుల చట్టం కింద లక్షలాది క్లెయిమ్‌లు దాఖలు చేసినప్పటికీ, అవి పరిష్కారం కాకుండా మిగిలిపోయాయని నివేదికలో చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. అటవీ హక్కుల చట్టం కింద గణనీయమైన సంఖ్యలో క్లెయిమ్‌లు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయన్న వాదన ఒక వ్యక్తి సమర్పించిన ఒకే ఒక్క సమాచారంపై ఆధారపడి ఉందని మండిపడ్డారు. ధ్రువీకరించని సమాచారంపై ఆధారపడి ఈ నివేదికను రూపొందించారని మండిపడ్డారు. దీంతో ఈ నివేదిక నిష్పాక్షికతను ప్రశ్నించాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. "అటవీ హక్కుల చట్టం కింద భారత్‌లో 54 లక్షలకు పైగా క్లెయిమ్‌లు దాఖలయ్యాయి. వాటిలో 80 శాతానికి పైగా పరిష్కారమయ్యాయి. 25 లక్షలకు పైగా టైటిళ్లు పంపిణీ చేశాం. ధ్రువీకరించని సమర్పణల ఆధారంగా ఏర్పడిన ఇటువంటి వ్యత్యాసాలను సరిదిద్దేందుకు ప్రత్యేక ప్రతినిధికి నవీకరించిన డేటాను అందించడానికి భారత్ ముందుకొచ్చింది. ఏ వర్గాన్నీ వెనుకబడకుండా చూసే సుస్థిర, సంపూర్ణ అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉంది. ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు, ప్రోత్సాహానికి భారత్ నిరంతరం మద్దతు ఇస్తోంది" అని స్వరూప్ చెప్పారు.

## చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కమిటీకి అధ్యక్షత వహించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ద్వారా వెల్లడించింది. కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన చెరకు రైతుల ప్రతినిధులు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రితో సమావేశమైన అనంతరం ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. చెరకు సాగు ఖర్చులు, ఇతర సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుని రైతులకు మరింత మెరుగైన ప్రతిఫలం అందించాలన్న డిమాండ్‌ను కమిటీ పరిశీలించనుంది. అలాగే చక్కెర ఉత్పత్తి వ్యయం, మార్కెట్‌లో లభిస్తున్న ధరలు, చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎక్స్-మిల్ కనీస విక్రయ ధర సవరణ అవసరాన్ని కూడా అధ్యయనం చేయనుంది. చక్కెర రికవరీ శాతాన్ని పరీక్షించే, నమోదు చేసే ప్రస్తుత విధానాలను కమిటీ సమీక్షించనుంది. రికవరీ వివరాల నిర్ధారణలో పారదర్శకతను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఫార్సులు చేయనుంది. చక్కెర మిల్లుల్లో చెరకు తూకం వేసే విధానాలు, తూకపు యంత్రాల క్రమబద్ధీకరణ, తనిఖీలు, ధ్రువీకరణ వ్యవస్థలు ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయన్న అంశాలను కూడా పరిశీలించనుంది. యంత్రాల ద్వారా కోత కోసిన చెరకులో బరువు తగ్గింపునకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయడంతో పాటు, యాంత్రిక కోత కారణంగా వాస్తవంగా ఎంత నష్టం జరుగుతోంది? ఆ నష్టం రైతులకు చెల్లించే చెరకు ధరపై ఎలాంటి ప్రభావం చూపుతోంది? అనే అంశాలను విశ్లేషించనుంది. అవసరమైతే ఇతర సంబంధిత అంశాలనూ పరిశీలించనుంది. ఈ కమిటీ రైతు సంఘాల ప్రతినిధులు, చక్కెర మిల్లుల సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, నిపుణులు, ఇతర సంబంధిత సంస్థలతో సంప్రదింపులు జరపనుంది. తన పరిశీలనలతో పాటు నిర్దిష్ట సిఫార్సులతో కూడిన నివేదికను వీలైనంత త్వరగా సమర్పించనుంది. అనంతరం సంబంధిత అధికారం ఆ నివేదికను పరిశీలించనుంది. ప్రొఫెసర్ రమేశ్ చంద్ర వ్యవసాయ ఆర్థిక శాస్త్రం, ప్రజా విధానాల నిపుణుడు. ఆయన 2015 నుంచి 2026 వరకు నీతి ఆయోగ్ సభ్యుడిగా పనిచేశారు. గతంలో -నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకనామిక్స్ అండ్ పాలసీ డైరెక్టర్‌గా, 15వ ఆర్థిక సంఘం సభ్యుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కమిటీలో వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వ్యవసాయ కమిషనర్, ఆహార, ప్రజా పంపిణీ శాఖ జాయింట్ సెక్రటరీ (షుగర్), వినియోగదారుల వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ (లీగల్ మెట్రాలజీ) సభ్యులుగా ఉన్నారు. చెరకు సాగు ఖర్చులు, రైతులకు లభించే ధర, చక్కెర రికవరీ, తూకాల్లో పారదర్శకత వంటి కీలక అంశాలపై ఈ కమిటీ చేసే సిఫార్సులు చెరకు రైతుల సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి.

## పశువుల తాగునీటి కష్టాలు తీర్చిన సర్పంచ్!





**నేరడిగొండ, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో పశువుల తాగునీటి ఎద్దడికి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న తక్షణమే చొరవ చూపి పరిష్కారం చూపారు. గ్రామంలోని పశువుల నీటి తొట్టి వద్ద ఉన్న బోర్వెల్ పాడవడంతో కొన్ని రోజులుగా పశువులకు తీవ్రంగా తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన పశువుల కాపరులు వెంటనే సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. సర్పంచ్ తక్షణమే స్పందించి, పశువులకు ఎలాంటి తాగునీటి కష్టాలు రాకూడదనే ఉద్దేశంతో బోర్వెల్‌ను రిపేర్ చేయించి, నీటి తొట్టిలను బాగు చేయించారు. తమ సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి, పశువుల తాగునీటి ఎద్దడిని తీర్చిన సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్నకు పశువుల కాపరులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు రోటరీ స్లాషర్లపై 50% రాయితీ
### దరఖాస్తుకు తుది గడువు అక్టోబర్ 27

**జన్నారం, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** జాతీయ తినదగిన నూనెగింజల మిషన్ - ఆయిల్ పామ్ (చీవీజూ-ౠా) పథకం కింద రైతులకు రోటరీ స్లాషర్లపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా ఉద్యానవన అధికారిని కె సహజ ఒక ప్రకటన లో తెలిపారు.

పొలాల్లో కలుపు మొక్కలు, గడ్డి తొలగింపు వంటి పనులకు ఉపయోగపడే రోటరీ స్లాషర్లను ఈ పథకం ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు ఈ నెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాల జిరాక్స్ కాపీలు, పూర్తి చేసిన దరఖాస్తు ఫారం జత చేయాలని తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో నాగభూషణ పాఠశాల విద్యార్థుల ప్రతిభ







### ముగ్గురికి స్వర్ణ పతకాలు.. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**బాసర అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :** సిద్దిపేటలో 70వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో నిర్మల్ జిల్లాలోని బాసర నాగభూషణం పాఠశాలకు చెందిన సి.హెచ్. అవంతి, ఎం.చరణ్, జి. మనీష్ స్వర్ణ పతకాలు సాధించి జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికయ్యారు. అలాగే డి.అవినాష్, బి.సాయి రజత పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి నిర్మల్ జిల్లాకు పేరు తీసుకువచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బాబురావుతో పాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలి







**మంచిర్యాల, 14, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల్లో రోగులకు నాణ్యమైన, సురక్షితమైన, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, వైద్య పరికరాల నిర్వహణ, రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వైద్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను ప్రతిరోజూ పరిశీలించాలని, మందులను సరైన పద్ధతిలో నిల్వ చేయాలని, వ్యాక్సిన్లను నిర్దేశిత ఉష్ణోగ్రతల్లో భద్రపరచాలని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహిస్తూ, రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్య శాఖ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## రంగ రంగ వైభవంగా శ్రీ దుర్గాదేవి పల్లకి ఊరేగింపు





**నేరడిగొండ, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో నవదుర్గ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి పల్లకీ సేవ అత్యంత రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాలు, భక్తుల శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారి ఊరేగింపు వైభవంగా సాగింది.

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు, దుర్గాదేవి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా భక్తులు రోజంతా ఉపవాస దీక్షలు చేపట్టి, అత్యంత నియమ నిష్ఠలతో అమ్మవారి పల్లకీ సేవలో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి గ్రామా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

గ్రామ వీధులన్నీ భక్తిపారవశ్యంతో, "జై భవానీ.. జై జై భవానీ" స్మరణలతో మారుమోగిపోయాయి. ఈ వేడుకలో సేవా సమితి సభ్యులు, దుర్గాదేవి చైర్మన్ జి.సంతోష్, సిహెచ్ గంగాధర్, ఎస్అనిల్, జి చరణ్, ఎన్.హరీష్ గ్రామ పెద్దలు, యువకులు, భక్తజనం భారీగా పాల్గొన్నారు.

## వాగులో నుండి అక్రమ నీటిని తరలిస్తే చర్యలు తప్పవు..
### - సోనాల తహసిల్దార్ మల్లేష్



**సోనాల, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలంలోని చింతల్ బోరి ప్రాజెక్టు నుండి సోనాల వరకు వాగులో అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా మోటర్లు బిగించడం చట్ట వ్యతిరేకమని, నీటి నిల్వలు తగ్గిపోయి తాగడానికి కూడా మంచినీరు దొరకని పరిస్థితి వస్తుందని సోనాల తహసిల్దార్ మల్లేష్ అన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక వాగులు ఎండిపోయి పశువులకు తాగడానికి నీరు దొరకని పరిస్థితి ఉంది కాబట్టి. వాగులో ఎవరైనా మోటార్ల ద్వారా నీటిని తీసుకెళ్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సింగరేణి సంస్థకు "బకాయిల గుదిబండ"పై ప్రత్యేక కథనం "ప్రజాజ్యోతి"లో ...

# అప్పట్లో బ్యాంకుల్లో వేల కోట్ల నిల్వలు..

- ఇప్పుడు అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలా?
- సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలు ఎప్పుడు వసూలవుతాయి?
- ప్రభుత్వాలు మారుతున్నా మారని పరిస్థితి.. రాజకీయ విమర్శలకే పరిమితమైన బకాయిల సమస్య
- ఉద్యోగుల వేతనాలు, పండుగ బోనస్‌లు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు నిధుల కొరత

**మంచిర్యాల, 14, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** బొగ్గును ఉత్పత్తి చేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటూ, వేలాది మంది కార్మికులకు వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగుల సంక్షేమంతో పాటు సంస్థ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాల్సిన సింగరేణి కాలరీస్ సంస్థకు నేడు ఆర్థిక ఇబ్బందులు ఎందుకు ఎదురవుతున్నాయి? ఒకప్పుడు బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయల నిల్వలు ఉన్నాయని చెప్పుకునే సంస్థ, ప్రస్తుతం ఉద్యోగుల వేతనాలు, పండుగ అడ్వాన్సులు, బోనస్‌లు, ఇతర చెల్లింపుల కోసం నిధుల సమీకరణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వార్తలు వస్తుండటానికి కారణాలేమిటి? రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు సుమారు రూ.59 వేల కోట్లకు చేరినట్లు గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పేర్కొంటుండగా, ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందనే ప్రశ్న కార్మిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక సంస్థ సజావుగా నడవాలంటే నిరంతర ఆర్థిక వనరులు అవసరం. సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గును విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, ఇతర వినియోగదారులకు విక్రయించడం ద్వారా ఆదాయం సమకూరుతుంది. ఆ ఆదాయంతో కార్మికులకు, ఉద్యోగులకు నెలనెలా వేతనాలు చెల్లించాలి. గనుల నిర్వహణకు అవసరమైన యంత్రాలు, పరికరాలు కొనుగోలు చేయాలి. భద్రతా ప్రమాణాలను మెరుగు పరచాలి. కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. సంస్థ విస్తరణ, ఉత్పత్తి పెంపు, భవిష్యత్తు అవసరాలకు తగిన పెట్టుబడులు పెట్టాలి. ఇవన్నీ నిరంతరం కొనసాగాలంటే సంస్థకు రావాల్సిన బిల్లులు సకాలంలో వసూలు కావడం అత్యంత కీలకం. సరఫరా చేసిన బొగ్గుకు సంబంధించిన బకాయిలు దీర్ఘకాలంగా పేరుకుపోతే సంస్థ నగదు లభ్యతపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. అయితే సింగరేణి ప్రస్తుత ఆర్థిక పరిస్థితికి బకాయిలే ఏకైక కారణమా? సంస్థ ఆదాయాలు, ఖర్చులు, అప్పులు, ఇతర ఆర్థిక బాధ్యతలు ఎంతవరకు ప్రభావం చూపుతున్నాయి? అనే అంశాలపై సమగ్ర విశ్లేషణ అవసరం.

**రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి కొనసాగుతున్న బకాయిల వివాదం... :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే సింగరేణికి రాష్ట్ర విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిల అంశం రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారింది. ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలు సింగరేణి నుంచి కొనుగోలు చేసిన బొగ్గుకు సంబంధించి సకాలంలో చెల్లింపులు జరగడం లేదని అప్పట్లో కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ తదితర రాజకీయ పార్టీలు విమర్శలు గుప్పించాయి. ఈ సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్, బీఎంఎస్ వంటి కార్మిక సంఘాలు కూడా వివిధ సందర్భాల్లో డిమాండ్ చేస్తూ వచ్చాయి. అప్పట్లో బకాయిల మొత్తం సుమారు రూ.29 వేల కోట్ల స్థాయిలో ఉందని రాజకీయ వర్గాలు, కార్మిక సంఘాలు ప్రస్తావించేవి. అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదు. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనైనా ఈ బకాయిల సమస్యకు పరిష్కారం లభిస్తుందని కార్మికులు ఆశించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సింగరేణి బకాయిల అంశాన్ని ప్రస్తావించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి వసూళ్లకు ఎలాంటి చర్యలు తీసుకుంది? బకాయిల చెల్లింపునకు నిర్దిష్ట గడువుతో కూడిన కార్యాచరణను ప్రకటించిందా? ఇప్పటివరకు ఎంత మొత్తం వసూలైంది? ఇంకా ఎంత




మొత్తం బకాయిగా ఉంది? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు అవసరమవుతున్నాయి. ప్రభుత్వాలు మారినా, రాజకీయ నాయకుల విమర్శలు మారినా, బకాయిల సమస్య మాత్రం కొనసాగుతుండటం సింగరేణి భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తోంది.

**రూ.29 వేల కోట్ల నుంచి రూ.59 వేల కోట్లకు ఎలా పెరిగాయి? :** ఒకప్పుడు సుమారు రూ.29 వేల కోట్లుగా ప్రస్తావించిన బకాయిలు ప్రస్తుతం రూ.59 వేల కోట్లకు చేరినట్లు ఏఐటీయూసీ తో పాటు ఇతర సంఘాల నాయకులు విమర్శలు చేస్తున్నారు . ఈ మొత్తం ఏయే సంస్థల నుంచి రావాల్సి ఉంది? అసలు బొగ్గు సరఫరా బిల్లులకు సంబంధించిన బకాయిలు ఎంత? ఆలస్యపు చెల్లింపులు, వడ్డీలు లేదా ఇతర ఆర్థిక అంశాలు ఇందులో ఉన్నాయా? వివిధ కాలాలకు సంబంధించిన బకాయిల వివరాలేమిటి? అనే అంశాలపై ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమగ్ర వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది. బకాయిల మొత్తం పెరుగుతున్నట్లయితే, వాటి వసూళ్ల కోసం గతంలో తీసుకున్న చర్యలు ఏమిటి? చెల్లింపులు నిలిచిపోవడానికి కారణాలేమిటి? బాధ్యత వహించాల్సిన సంస్థలు ఏవి? అనే ప్రశ్నలకూ సమాధానాలు రావాలి. రూ.59 వేల కోట్లు అనేది సాధారణ మొత్తం కాదు. ఈ స్థాయిలో బకాయిలు పేరుకుపోయినట్లు చెబుతున్నప్పుడు, వాటి ప్రభావం సింగరేణి నగదు ప్రవాహంపై ఎంతవరకు ఉందో ప్రజలకు తెలియజేయాలి. అదే సమయంలో ఈ మొత్తాన్ని పూర్తిగా వసూలు చేయగలమా, ఎంత మొత్తాన్ని ఎప్పటిలోగా చెల్లించే అవకాశం ఉంది, ప్రభుత్వాలు ఏ మేరకు ఆర్థిక సహకారం అందించగలవు అనే అంశాలపై వాస్తవిక అంచనాలతో కూడిన ప్రకటన రావాలి. కేవలం రాజకీయ ఆరోపణలు, పరస్పర విమర్శలతో సమస్య పరిష్కారం కాదు. అధికారిక లెక్కలు, స్పష్టమైన గడువులు, జవాబుదారీతనంతో కూడిన కార్యాచరణ ద్వారానే కార్మికుల్లో విశ్వాసం పెరుగుతుంది.

**ప్రతి నెల వేతనాలు, పండుగ బోనస్‌ల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందా? :** ప్రస్తుతం దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ఉద్యోగులకు దసరా అడ్వాన్స్, పీఎల్ఆర్ బోనస్, లాభాల వాటా వంటి చెల్లింపులు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల వేతనాలు, పండుగ చెల్లింపులు, ఇతర ఆర్థిక బాధ్యతల నిర్వహణ




కోసం బ్యాంకుల నుంచి అప్పులు సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు స్పష్టమైన అధికారిక వివరణ ఇవ్వకపోవడంతో వాస్తవ పరిస్థితి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నగదు నిల్వలు ఎంత? తక్షణ చెల్లింపుల కోసం అవసరమైన నిధులు ఎంత? బ్యాంకు రుణాలు తీసుకున్నదా? తీసుకుంటే వాటి మొత్తం, అవసరం, తిరిగి చెల్లించే ప్రణాళిక ఏమిటి? అనే వివరాలను యాజమాన్యం వెల్లడించాలి. బొగ్గు ఉత్పత్తి చేసి విక్రయిస్తున్న సంస్థ తన రోజువారీ కార్యకలాపాలకు అవసరమైన నిధులను సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అదే సమయంలో వినియోగదారుల నుంచి రావాల్సిన బిల్లులు సకాలంలో వసూలు కాకపోతే నగదు నిర్వహణలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. అయితే సింగరేణి అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతోందన్న వార్తలు వాస్తవమైతే, అది కేవలం యాజమాన్యానికి సంబంధించిన పరిపాలనా అంశంగా కాకుండా, సంస్థ ఆర్థిక నిర్వహణపై సమగ్ర సమీక్ష అవసరమని సూచించే పరిణామంగా చూడాలి. వార్తల్లో వస్తున్న విషయాలపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంది. వాస్తవ పరిస్థితిని దాచిపెట్టకుండా, సంస్థ ఆర్థిక స్థితిగతులను కార్మికులకు, ప్రజలకు తెలియజేయడం అవసరం.

**గుర్తింపు సంఘం ముట్టడి.. ప్రభుత్వానికి మరో హెచ్చరిక.. :** సింగరేణికి రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధను ముట్టడించి భారీ ధర్నా నిర్వహించింది. ఈ అంశం సంచలనం గా మారింది . సింగరేణి పరిధిలోని 12 డివిజన్ల నుంచి సుమారు 1,450 మంది కార్మికులు, యూనియన్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తదితరులు రాష్ట్ర ప్రభుత్వం బకాయిల చెల్లింపుపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెలాఖరులోగా సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే జెన్‌కో, ట్రాన్స్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేత దిశగా పోరాటాన్ని తీసుకెళ్తామని




హెచ్చరించారు. గుర్తింపు కార్మిక సంఘమే ఈ స్థాయిలో ఆందోళనకు దిగడం బకాయిల సమస్య కార్మిక సంఘాల దృష్టిలో ఎంత తీవ్రమైందో తెలియజేస్తోంది. అయితే ఆందోళనలు, ధర్నాలు, ముట్టడి కార్యక్రమాలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచగలిగినా, బకాయిల వసూళ్లకు అవసరమైన ఆర్థిక, పరిపాలనా నిర్ణయాలు తీసుకున్నప్పుడే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అందువల్ల ఈ నెలాఖరులోగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? బకాయిల చెల్లింపునకు నిర్దిష్ట ప్రణాళిక ప్రకటిస్తుందా? లేక మరోసారి హామీలతోనే సరిపెడుతుందా? అనేది వేచి చూడాల్సి ఉంది.

**అసలు బాధ్యత ఎవరిది? పరిష్కారం ఎప్పుడు? :** సింగరేణి అనేది కేవలం బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థ మాత్రమే కాదు. వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాల జీవనాధారంతో పాటు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కూడా కీలకమైన సంస్థ. సంస్థకు రావాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించకపోవడం వల్ల ఆర్థిక నిర్వహణపై ఒత్తిడి పెరుగుతుంటే, దానికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత సంబంధిత ప్రభుత్వాలు, విద్యుత్ సంస్థలు, సింగరేణి యాజమాన్యంపై ఉంది. బకాయిల చెల్లింపును ఒక ప్రభుత్వంపై మరొక ప్రభుత్వం నెట్టివేయ డం, రాజకీయ పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకోవడం వల్ల ప్రయోజనం లేదు. సమస్యను పరిష్కరించేందుకు అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలి. సింగరేణి యాజమాన్యం సంస్థ ఆదాయాలు, ఖర్చులు, నగదు నిల్వలు, అప్పులు, రావాల్సిన బకాయిలపై వాస్తవిక నివేదికను ప్రకటించాలి. ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల నుంచి రావాల్సిన మొత్తాలపై స్పష్టతనిస్తూ, చెల్లింపుల కోసం కాలపరిమితితో కూడిన ప్రణాళిక రూపొందించాలి. ఒకేసారి మొత్తం చెల్లించడం సాధ్యం కాకపోతే విడతలవారీ చెల్లింపుల షెడ్యూల్‌ను ప్రకటించి అమలు చేయాలి. ఈ చర్యలతోనే సింగరేణి ఆర్థిక స్థిరత్వానికి భరోసా లభిస్తుంది. ఒకప్పుడు ఆర్థికంగా బలంగా ఉన్నట్లు చెప్పుకునే సింగరేణి సంస్థకు నేడు ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్న ప్రశ్నకు సమాధానం తెలుసుకో వాలంటే రాజకీయ ఆరోపణలకు అతీతంగా సంస్థ ఆర్థిక లెక్కలను పరిశీలించాలి. బకాయిలు ఎంత? అవి ఎందుకు పేరుకుపోయాయి? వాటి వసూళ్లలో జాప్యానికి ఎవరు బాధ్యులు? సంస్థ నిర్వహణపై వాటి ప్రభావం ఎంత? అనే అంశాలపై పారదర్శకత అవసరం. రూ.59 వేల కోట్ల బకాయిల అంశం మరో రాజకీయ వివాదంగా మిగిలిపోకుండా, సింగరేణి ఆర్థిక భవిష్యత్తును కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి. కార్మికులకు సకాలంలో వేతనాలు, బోనస్‌లు, సంక్షేమ ప్రయోజనాలు అందడంతో పాటు సంస్థ అభివృద్ధి నిరాటంకంగా కొనసాగాలంటే బకాయిల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం అత్యవసరం. సింగరేణి ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ చిత్తశుద్ధి మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాల్సిన సమయం ఆసన్నమైంది.

## జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేరడిగొండ, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక జర్నలిస్ట్ షేక్ ఫసీయుద్దీన్‌ను టీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు బుధవారం పరామర్శించారు. నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫసీయుద్దీన్ త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రమాదాల బారిన పడిన వారికి మనోధైర్యం కల్పించి అండగా నిలవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. తనను స్వయంగా కలిసి ఆత్మీయంగా ధైర్యం చెప్పిన రాథోడ్ బాపురావుకు జర్నలిస్ట్ షేక్ ఫసీయుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ
### జన్నారం--పొనకల్ గాంధీనగర్‌లో ఘనంగా కార్యక్రమం



**జన్నారం, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :** జన్నారం, పొనకల్ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌లో బుధవారం పిసిఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ మాట్లాడుతూ ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 200 చీరలను పీ సీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు, నోముల రాజ్ కుమార్, కానగంటి దేవయ్య, యాదగిరి కృష్ణారావు, సకినాల భూమేష్ , దుర్గం తిరుపతి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్ మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి బ్యూరో)
నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అచ్చంపేట శాసనసభ్యుడు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్





సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ రెవిన్యూ బి చెన్నయ్య, బుధవారం అచ్చంపేటనియోజకవర్గంలోని మన్ననూర్ గ్రామంలో పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి మన్ననూర్‌కు చేరుకున్న సందర్భంగాప్రజాప్రతినిధులు, అధికారులు ఉపముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు. జిల్లా పర్యటనలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిమన్ననూర్‌కు చేరుకున్నారు.

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు కర్ని పాఠశాల విద్యార్థులు ఎంపిక

**నలుగురు విద్యార్థుల ప్రతిభకు రాష్ట్రస్థాయి గుర్తింపు**

**ఈ నెల 15 నుంచి 17 వరకు సరూర్‌నగర్ స్టేడియంలో పోటీలు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):
గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటుతూ రాష్ట్రస్థాయికి దూసుకెళ్తున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం కర్ని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖో–ఖో క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై



పాఠశాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు. ఈ నెల 11న మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖో–ఖో ఎంపిక పోటీల్లో కర్ని పాఠశాలకు చెందిన డి. అరవింద్, వి. నితిన్, బి. రేవతి, రోషిణి అత్యుత్తమ ఆటతీరుతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన నలుగురు విద్యార్థులు ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న 45వ రాష్ట్రస్థాయి జూనియర్ ఖో–ఖో పోటీల్లో పాల్గొన నున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వెంకటయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు బి.రూప తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటూ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నలుగురు విద్యార్థులు ఒకేసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో కర్ని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాలమూరు ప్రాజెక్టుల పూర్తికి కట్టుబడి ఉన్నాం!

**- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం**

**- నార్లాపూర్‌లో రెండు బాహుబలి మోటార్ల ప్రారంభం.. మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 14 (ప్రజాజ్యోతి): ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, చివరి ఆయకట్టు వరకు నీరందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా నార్లాపూర్





రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన రెండు భారీ బాహుబలి మోటార్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంపై రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిన గత పాలకులు.. పాలమూరు రైతాంగానికి సాగునీరు అందించే ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు.

మహాత్మాగాంధీ–కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిలాసాగర్ వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఎకరాలకు నీరందించాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తూ, పెండింగ్ పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఉమ్మడి జిల్లాలోని ఇతర ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, వ్యవసాయానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తెచ్చి సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# తెలంగాణలో పుట్టడమే అదృష్టంగా భావించేలా సంక్షేమ పథకాలు

**పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది**

**అచ్చంపేట ప్రాంతానికి నాకు 46 ఏండ్ల అనుబంధం ఉంది**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మన్ననూర్‌లో రూ.53.78 కోట్లతో 220/30 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన**

నాగర్ కర్నూల్
అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి బ్యూరో):
తెలంగాణ రాష్ట్రంలో పుట్టడమే అదృష్టంగా భావించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకు ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రతి



కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో రూ.53.78 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 220/30 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సహాయం, రైతుల సంక్షేమం, మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలను వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సంక్షేమం అనేది కేవలం కొన్ని వర్గాలకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు చేరాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, రైతులకు అండగా నిలవడం, మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలగడం వంటి అంశాలకు సంక్షేమ కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన వివరించారు. ఆహార భద్రత నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు, రైతుల సంక్షేమం నుంచి మహిళల ప్రయాణ సౌకర్యాల వరకు పలు రంగాల్లో ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు అందించే సంక్షేమ ప్రయోజనాలు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఆహార భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 43 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని వెల్లడించారు. సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 72 లక్షల మంది రైతులకు రైతు బీమా పథకానికి సంబంధించిన నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. మెరుగుపరచడంలో కీలకమని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అంశాల్లో ఒకటని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 76 వేల మంది నిరుద్యోగ

స్వావలంబన కల్పించడం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి జీవనానికి అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కూడా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు అందించడంతో పాటు విద్యుత్, వైద్యం, ఆహార భద్రత వంటి కీలక రంగాల్లో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజల జీవన ప్రయాణంలోని వివిధ దశల్లో ప్రభుత్వ సహకారం అందేలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడం, ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడంలో పేదలకు

యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. లో నాకు నాలుగు



దశాబ్దాల పరిచయాలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గం ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉండేదని రానున్న రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో ఒక మంచి జంక్షన్ గా... మారబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గత మూడేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,64,431 కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా



రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని, జిల్లాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులు, నదులు, ఖనిజ సంపద, మానవ వనరుల ఆధారంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు. ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు రాష్ట్రంలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, కోటి ఆరు లక్షల కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నాయని భట్టి విక్రమార్క వివరించారు. దాదాపు కోటి ఆరు లక్షల కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం ఇస్తున్నామని చెప్పారు.

## డిప్యూటీ సీఎం భట్టి సహకారంతో అచ్చంపేటలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న లో–వోల్టేజీ, విద్యుత్ సరఫరా అంతరాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గతంలో అచ్చంపేట నియోజకవర్గంలో లో–వోల్టేజీ సమస్యతోపాటు వర్షాలు, ఈదురుగాలులు వీచినప్పుడు విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడేదని పేర్కొన్నారు. దీంతో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని వివరించారు. ఈ సమస్యలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా, విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన సబ్‌స్టేషన్ల మంజూరుకు సహకరించారని తెలిపారు.

నియోజకవర్గంలో 14 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లతోపాటు, 220/33 కేవీ, 132/33 కేవీ సామర్థ్యాలతో మరో రెండు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ విద్యుత్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలవుతుందని, లో–వోల్టేజీ సమస్యలు తగ్గడంతోపాటు విద్యుత్ అంతరాయాల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏర్పాట్లు రానున్న 5 దశాబ్దాల పాటు నియోజకవర్గ విద్యుత్ అవసరాలకు తోడ్పడతాయని పేర్కొన్నారు. అచ్చంపేట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి, సుమారు 500 ఎకరాల్లో పీపీపీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలో ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి



విక్రమార్కసహకరిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటక రంగం అభివృద్ధిచెందడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేందుకు వీలుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అచ్చంపేటలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న తన విజ్ఞప్తికి స్పందించి, కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం జీఓ జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం, విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ నరసింహ, గ్రామ సర్పంచ్ మంజుల, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత,నేరాల నియంత్రణే లక్ష్యం: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాలలో విస్తృత వాహన తనిఖీలు**

గద్వాల అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):
పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,అనుమానాస్పద కార్యకలాపాల కట్టడి,రోడ్డు



ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనల అమలును పటిష్టం చేసేందుకు పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.గద్వాల పట్టణంలోని ఫ్లైఓవర్‌పై ఉన్న 'టీ' జంక్షన్ వద్ద పట్టణ ఎస్ఐ శ్రీనివాస్,సీఐ టంగుటూరి శ్రీను ఆధ్వర్యంలో,మేలచెరువు చౌరస్తా వద్ద రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు,డ్రైవింగ్ లైసెన్సులు,ఇతర అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు.జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహిస్తున్న ప్రాంతాలను సందర్శించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.నేరాల నియంత్రణలో భాగంగా ప్రధాన రహదారులు,రద్దీ కూడళ్లు,కీలక ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.వాహన తనిఖీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలని పోలీసులు సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.ట్రాఫిక్



నిబంధనల ఉల్లంఘన వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

## ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యం:

నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణ,రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.వాహనదారులు అవసరమైన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రజల భద్రత కోసం నిర్వహించే పోలీసుల తనిఖీలకు సహకరించి,ప్రమాదరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నార్లాపూర్ నింపేదాకా పంపులు నడపాలి

**– రైతులకు నీళ్లివ్వండి.. క్షమాపణ చెప్పండి!**

**– మంత్రి జూపల్లి వ్యాఖ్యలపై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ధ్వజం**

వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 14 (ప్రజాజ్యోతి): పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులను ఆపకుండా నడిపి, నార్లాపూర్ రిజర్వాయర్ పూర్తిగా నిండే వరకు నీటిని ఎత్తిపోయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడేళ్లుగా ప్రాజెక్టు పనులను నిలిపివేసి, ఇప్పుడు పంపులు ప్రారంభించిన ఘనత తమదేనన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడటం విడ్డూరంగా ఉందని



విమర్శించారు. నార్లాపూర్‌లో పంపుల ప్రారంభం సందర్భంగా మంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాల మూరు– ర ంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో పంపుల ప్రారంభానికి అవసరమైన పనులు పూర్తయ్యాయని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కాలువల టెండర్లను రద్దు చేసింది ఎవరు? మూడేళ్లుగా కాలువల తవ్వకాలను అడ్డుకున్నది ఎవరు? ప్రాజెక్టు పనులు సాగకుండా కోర్టుల్లో కేసులు వేసింది కాంగ్రెస్ పార్టీ కాదా? అని ప్రశ్నించారు. అప్పట్లో జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. మూడేళ్ల క్రితమే నార్లాపూర్‌లో పంపును కేసీఆర్ ప్రారంభించిన విషయం తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు వచ్చే అవకాశాలున్నాయని తెలిసినా, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులను ప్రారంభించి నార్లాపూర్, ఏదుల, వట్టెం రిజర్వాయర్లను నింపాలని బీఆర్ఎస్ గతంలోనే డిమాండ్ చేసిందని తెలిపారు. నార్లాపూర్–ఏదుల మధ్య పెండింగ్ పనులు పూర్తి చేయాలని పలుమార్లు కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. శ్రీశైలంలో నీరున్నప్పటికీ గత రెండు నెలలుగా నార్లాపూర్ పంపులను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి, రైతులపై ప్రేమ ఉంటే కనీసం రెండు పంపులైనా నడిపి వట్టెం, కరివెన వరకు సాగునీటిని తీసుకెళ్లవచ్చన్నారు. పది పంపులను నడిపేందుకు పెండింగ్ పనులు అడ్డంకిగా ఉన్నప్పటికీ, నార్లాపూర్, ఏదుల వద్ద రెండు పంపులను నడపడానికి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పంపులను కూడా పూర్తి స్థాయిలో ఎందుకు నడపలేదని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నీటిని సుమారు 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు తరలిస్తుంటే, తెలంగాణలో రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ హెచ్చరికల నేపథ్యంలోనే ప్రభుత్వం స్పందించి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మోటార్లను ప్రారంభించిందన్నారు. ఇప్పటికైనా నార్లాపూర్ రిజర్వాయర్ పూర్తిగా నిండే వరకు పంపులను నిరంతరాయంగా నడపాలని, ప్రాజెక్టులో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లుగా పనులను నిలిపివేసినందుకు పాలమూరు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని ఆయన పేర్కొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పుల సురేష్ బాబు



**దేవరుప్పుల, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం సీతారాంపురంలో బుధవారం గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్ర మాన్ని డీసీసీ ఉపాధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా బృందాలు సమన్వయంతో పనిచేసి గ్రామాల వారీగా పట్టభద్రులను సంప్రదించి నమోదు ప్రక్రియను విస్తృతం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ, బస్వ సంపత్, గ్రామ వార్డు మెంబర్ దుక్కిడి కమలమ్మ సోమాజి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బస్వ జహంగీర్, దుధాటి మైసారావు, కుసుంబ సోమాజి, గరిడే భాస్కర్, గరిడే చందరావు, పైండ్ల వీరయ్య, నర్సయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

### ఏర్పాట్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..



**పరకాల అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని పశువుల అంగడి మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరయ్యే మహిళలు, ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దామెర చెరువు వద్ద నిర్వహించనున్న బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఆనందోత్సాహాల మధ్య ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేడుకలకు వచ్చే మహిళలకు స్వాగతం పలికేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని, గొర్ల అంగడి మైదానంలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# తహసీల్దార్ చాంబర్‌లో కూలిన పైకప్పు

### – ఫర్నిచర్ ధ్వంసం...తప్పిన పెను ప్రమాదం



**కాటారం, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి :** తహసీల్దార్ చాంబర్‌లో ధర్మకోల్ సీట్లతో ఏర్పాటు చేసిన సీలింగ్ కూలిపోయి ఫర్నిచర్ ధ్వంసమైన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. భవనం పైకప్పు పెచ్చులు సీలింగ్‌పై పడటంతో ఒక్కసారిగా సీలింగ్ కూలిపోయింది. దీంతో కింద ఉన్న కంప్యూటర్లు, టేబుళ్లు, ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రి ధ్వంసమయ్యాయి. అయితే ఘటన జరిగిన సమయంలో చాంబర్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం కార్యాలయానికి వచ్చిన సిబ్బంది తహసీల్దార్ చాంబర్ సీలింగ్ కూలిపోయి ఉండటాన్ని గమనించి ఆశ్చర్యానికి గురయ్యారు. భవనం పైకప్పు నుంచి పెచ్చులు సీలింగ్‌పై పడటంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విధుల నిర్వహణ సమయంలో ఈ ఘటన జరిగి ఉంటే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉండేదని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల స్థితిగతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఘటన విషయం తెలుసుకున్న పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు ప్రమాద స్థలాన్ని చూడడానికి తరలివచ్చారు.

# బిక్కోజినాయక్ తండా గ్రామ పంచాయతీలో "ఇందిరమ్మ ఇండ్లు" గోల్ మాల్..!

- తూర్పుతండాలో లబ్దిదారు ఇల్లు ఫోటో తీస్తే.. సపవట్ తండా ఇల్లు కు ఫోటో పడింది
- పేర్లు ఒకటే కావడంతో మారిన బ్యాంక్ ఖాతాలు
- బాధితురాలు ఒకరైతే..రూ.2 లక్షలు డ్రా చేసిన మరొకరు
- మండలంలో విచిత్ర సంఘటన



**సంగెం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా అధికారుల నిర్లక్ష్యం, కనీస పరిశీలన లోపం వల్ల లబ్ధిదారులకు శాపంగా మారుతోంది. పేర్లు ఒకేలా ఉండటంతో ఒకరు కష్టపడి ఇల్లు నిర్మించుకుంటుంటే, దానికి సంబంధించిన ప్రభుత్వ నిధులు (బిల్లులు) మరొకరి బ్యాంక్ ఖాతాలో జమైన విచిత్ర సంఘటన సంగెం మండలం బిక్కోజినాయక్ తండా గ్రామ పంచాయతీలో వెలుగుచూసింది.

**ఒకే పేరు..ఇద్దరు వ్యక్తులు! :** మండల పరిధిలోని బిక్కోజినాయక్ తండా శివారు సపావత్ తండాకు చెందిన బానోత్ విజయ (భర్త భద్రు), అలాగే తూర్పు తండాకు చెందిన బానోత్ విజయ (భర్త ఈరు) ఇద్దరూ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికారుల విచారణ అనంతరం విజయ (భర్త ఈరు) దంపతులకు ఇల్లు మంజూరైంది.

లబ్ధిదారులు కష్టపడి బేస్మెంట్ స్థాయి వరకు ఇల్లు పూర్తి చేయగా, అధికారులు ఆ ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు.

**అధికారుల నిర్లక్ష్యం మారిన ఐడీ నంబర్ :** ఫోటోలు అప్‌లోడ్ చేసే సమయంలో ఆన్‌లైన్ పోర్టల్‌లో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. ఇల్లు మంజూరైన విజయ (భర్త ఈరు) బ్యాంక్ వివరాలకు బదులుగా, పొరపాటున విజయ (భర్త భద్రు)కు సంబంధించిన బ్యాంక్ ఖాతా (ఐడీ) నంబర్‌ను నమోదు చేశారు. ఇద్దరి పేర్లు 'విజయ' అని ఉండటమే ఈ తప్పుకు కారణమని తెలుస్తోంది.

**కట్టె కొట్టె తెచ్చె: ఖాతాలో పడటం.. డ్రా చేసుకోవడం! :** ప్రస్తుతం బాధితురాలి ఇల్లు స్లాబ్ (రూఫ్) దశకు చేరుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి విడుదలైన మొదటి, రెండో విడత బిల్లులు (మొత్తం రూ. 2,00,000) పొరపాటున విజయ (భర్త భద్రు) బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయి. తమకే ఇల్లు మంజూరైందేమోననే భావనతో ఆమె కుటుంబ సభ్యులు ఆ రెండు లక్షల రూపాయలను బ్యాంక్ నుండి డ్రా చేసుకున్నారు.

**'ప్రజావాణి' ఆశ్రయించిన బాధితురాలు :** రెక్కల కష్టంతో ఇల్లు కడుతున్న తనకు బిల్లు రాకపోవడంతో ఆందోళన చెందిన బాధితురాలు విజయ (భర్త ఈరు) కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో న్యాయం చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారుల తప్పిదం వల్ల తాము రోడ్డున పడాల్సి వస్తోందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.

# అంతిమ విజయం శ్రామిక వర్గ పోరాటానిదే

### - దోపిడీ, వివక్షలేని సమాజ నిర్మాణానికి ఐక్య పోరాటాలు చేయాలి - మోతె లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి



**హసన్‌పర్తి, అక్టోబరు 14 (ప్రజాజ్యోతి) :** పాలకవర్గాల దోపిడీ, పీడన, వివక్షలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గం ఐక్యంగా పోరాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు మోతె లింగారెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి పిలుపునిచ్చారు. సమానత్వ సాధనకు, దోపిడీ లేని సమాజ నిర్మాణానికి వామపక్ష, సామాజిక శక్తులు ఏకమై ఉద్యమించాలని వారు పేర్కొన్నారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో బుధవారం మండల భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన బీసీ హక్కుల సాధన సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోతె లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ..

నేటి సమాజంలో పెట్టుబడిదారీ, భూస్వామ్య విధానాల కారణంగా శ్రామిక వర్గం దోపిడీకి గురవుతోందన్నారు. మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థను నిర్మూలించి, సమానత్వంతో కూడిన సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా ఉద్యమించాలని సూచించారు. వెనుకబడిన తరగతులు, మహిళలు, రైతులు, కూలీలు, శ్రామికుల సమస్యల పరిష్కారానికి వర్గ, వర్ణ రహిత సమాజ నిర్మాణం అవసరమన్నారు. బహుజనులకు తగిన వాటా, ఆత్మగౌరవం, అధికారం దక్కాలన్నా, శ్రామిక వర్గానికి శ్రమదోపిడీ నుంచి విముక్తి కలగాలన్నా ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన సమితి మండల కమిటీ ఎన్నిక అనంతరం హసన్‌పర్తి మండల బీసీ హక్కుల సాధన సమితి కన్వీనర్‌గా నాంపల్లి లక్ష్మయ్యను, సహ కన్వీనర్లుగా గోపరాజు కుమారస్వామి, నేదునూరి కుమారస్వామి, గోపనబోయిన రాజయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, షేక్ బాబు, దుస్స, నేదునూరి రవికుమార్, తోట దామోదర్, నేదునూరి లక్ష్మీనారాయణ, దుస్స వెంకటేశ్వర్లు, మెట్టు జక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేనెప్పుడూ పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడినే!





- ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం..
- గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటున్నా:
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** తాను ఎప్పుడూ పాలకుడిని కాదని, ప్రజా సేవకుడిగానే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన క్యాంపు కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 31, 50వ డివిజన్ల పరిధిలోని దీన్‌దయాళ్ నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కాలనీ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

శాయంపేట డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యం గత మూడేళ్లుగా శాయంపేట డివిజన్‌లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ వాతావరణం కలిగిన శాయంపేట డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాంతంలోని కొన్ని కాలనీలకు ప్రజాప్రతినిధులు సైతం వెళ్లని పరిస్థితులు ఉండేవని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు.

ఇప్పటికే పలు కాలనీల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేశామని తెలిపారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందేలా కృషి చేశామని చెప్పారు. ఇంకా ఇళ్లు మంజూరు కావాల్సిన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రానున్న రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తమ ప్రాంతంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే తన లక్ష్యమని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి మార్క విజయ్, మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు, నెక్కొండ కవిత కిషన్, డివిజన్ అధ్యక్షుడు సత్తు రమేష్, మాజీ అధ్యక్షుడు సురేందర్, స్థానిక కాలనీ నాయకులు అశోక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- మౌలిక వసతుల కల్పనకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ









**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను సందర్శించి ఎక్స్-రే యూనిట్, ఎం.ఆర్.ఐ. యంత్రం, విద్యుత్ సరఫరా వ్యవస్థ, క్యాజువాలిటీ విభాగం ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎదురవుతున్న సమస్యలపై వైద్యశాల పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు.

ఎం.ఆర్.ఐ. యంత్రం నిరంతరాయంగా పనిచేసేందుకు అవసరమైన సామర్థ్యం కలిగిన స్టెబిలైజర్, ఆర్మర్డ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలని, ఎక్స్-రే యూనిట్‌కు కూడా అవసరమైన విద్యుత్ సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక క్యాజువాలిటీ విభాగం ఏర్పాటు చేయాలని, ఇం దుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని వైద్యశాల పర్యవేక్షకులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, సామాన్య ప్రజలకు నాణ్య మైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన వైద్యశాల పర్యవేక్షకులు డా. వెంకటరత్నం, టీజీఎండీసీ ఈఈ నందు పటేల్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమడూరులో సద్దుల బతుకమ్మ సంబురాలు



- సర్వాంగసుందరంగా ముస్తాబవుతున్న గ్రామం
- ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
- ఏడవ రోజే సద్దుల బతుకమ్మ వేడుకలు
- గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి పాలకవర్గం ఆధ్వర్యంలో పనుల పర్యవేక్షణ

**దేవరుప్పుల, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, అరుదైన ఆచారాలకు ప్రతీకగా నిలిచే పెద్దమడూరు గ్రామం అంగరంగ వైభవంగా జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా ఈ గ్రామంలో ఏడవ రోజే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాల కోసం ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలకు, గ్రామ ప్రజలకు ఏమాత్రం అసౌకర్యం కలగకుండా గ్రామంలోని వాడవాడలా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. బతుకమ్మ ఆడే ప్రాంగణాలతో పాటు వీధులన్నింటినీ కనువిందు చేసే భారీ విద్యుత్ కాంతులతో, రంగురంగుల లైట్లతో అలంకరిస్తున్నారు. వేడుకల్లో పాల్గొనే మహిళల దాహార్తిని తీర్చేందుకు చల్లటి తాగునీటి వసతితో పాటు అన్ని రకాల సౌకర్యాలను సమకూరుస్తున్నారు. ఈ ఏర్పాట్లన్నింటినీ గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి పాలకవర్గం స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ గ్రామంలోని కోడళ్ళు అత్తవారింట్లోనూ, తిరిగి పుట్టింటికి వెళ్లి తల్లిగారింట్లోనూ ఇలా రెండు చోట్ల బతుకమ్మ వేడుకలను అత్యంత వేడుకగా జరుపుకోవడం విశేషం. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనేలా ఇంతటి భారీ ఏర్పాట్లు చేస్తున్న బబ్బురి శ్రీకాంత్ గౌడ్‌కు, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గ్రామ ప్రజలు, మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నడికూడలో పీహెచ్‌సీ, మహిళా సమైక్య భవనాల పరిశీలన..

### నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి..



**నడికూడ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), మహిళా సమైక్య భవనాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భవనాల నిర్మాణ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నడికూడ మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాలను పరిశీలించి, వాటి నిర్మాణ వివరాలను తెలుసుకున్నారు.

# కడవెండిలో ఎస్ఎస్సీ టాపర్స్‌కు 'రేణుక' ప్రతిభా పురస్కారాలు



**దేవరుప్పుల, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):** స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్ఎస్సీ టాపర్స్‌కు 'రేణుక మెమోరియల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు బుధవారం అందజేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ అడవుల్లో ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన విప్లవ రచయిత్రి గుముడవెల్లి రేణుక స్మారకార్థం ఈ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆమె తండ్రి గుముడవెల్లి సోమయ్య తెలిపారు. హెచ్‌ఎం ఎన్.ఎన్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సమీక్ష (రూ. 10,000), రాంచరణ్ (రూ. 10,000), నిహారిక (రూ. 7,500), అభిలాష్ (రూ. 7,500), సింధు (రూ. 5,000)లకు రేణుక కుటుంబసభ్యులు నగదు బహుమతులు అందజేశారు. రేణుక రచనల సంపుటాల ప్రచురణతో పాటు ప్రతీఏటా ఈ పురస్కారాలు కొనసాగిస్తామని సోమయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తల్లి జయమ్మ, సోదరుడు జీవీకే ప్రసాద్, ఉపాధ్యాయ నేతలు ఏ.నరసింహారెడ్డి, శ్రీనివాస్, డీ.నరసింహారెడ్డి, సర్పంచ్ బాషిపాక రాములు, లీనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ హసీనాబాను



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గంగాదేవి ఆలయంలో కార్యదర్శి కల్పన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యఫలమని, ఆలయ కమిటీ సభ్యులు మరియు నిర్వాహకులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దుర్గ మాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కుంభం కీర్తి రెడ్డి

భువనగిరి, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): దసరా శరన్నవరాత్రులు సందర్భంగా,భువనగిరి పట్టణంలో నేతాజీ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భువనగిరి



నియోజకవర్గం ప్రజలు సుఖ శాంతులతో దసరా పండుగ ను నిర్వహించుకోవాలని అందరికి ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లొ మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల యూత్ సభ్యులు హిరేకార్ శ్రీను,సుర్వి మణికంఠ నరేష్ సునీల్ రాహుల్ రాకేష్ మాజీ మున్సిపల్.చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ చల్లగురుగుల కృష్ణవేణి రఘుబాబు గుర్రాల సంతోషి,శ్రీవాణి గణేష్ రెడ్డి పట్టణఅధ్యక్షులు కూర వెంకటేష్ పడిగేల ప్రదీప్ ఈరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రత.. పోలీసుల బాధ్యత: ఎస్సై క్రాంతి కుమార్

## మహిళలకు మరింత చేరువగా పోలీసు.. 'అక్క కార్యక్రమం'తో ప్రజల్లో భరోసా

తుంగతుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రతి ఒక్కరికీ పోలీసు శాఖ అండగా నిలుస్తుందనే భరోసా కల్పించడమే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతుందని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన పోలీస్



ప్రజా భరోసా కార్యక్రమాన్ని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు సూచనలతో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మహిళలు, ఆటో డ్రైవర్లు, చిన్నారుల రక్షణ, ఫోక్సు చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, మరియు గంజాయి వ్యతిరేకతపై అవగాహన కల్పించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు రావడానికి భయపడాల్సిన అవసరం లేదని, సమస్య ఏదైనా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్లు ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడమే పోలీస్ అక్క కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పోలీసులు కేవలం నేరం జరిగిన తర్వాత స్పందించే వ్యవస్థగా కాకుండా.. ప్రజల సమస్యలను ముందుగానే తెలుసుకుని పరిష్కరించే ప్రజా భరోసా వ్యవస్థగా పనిచేయాలనే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రాములు గౌడ్

## తూర్పుగూడెంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం

తుంగతుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): మండలంలోని తూర్పుగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో జిల్లా గుండగాని రాములు గౌడ్



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలోని పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుణిగంటి యాదగిరి, మాజీ అధ్యక్షులు గుండ్ల వెంకన్న, ఉపసర్పంచ్ కళ్యాణ్, డాక్టర్ వెంకన్న, మల్లయ్య, నరసయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ధర్నా

చిట్యాల అక్టోబర్ 14 ప్రజా జ్యోతి: చిట్యాల మండలం వెలిమినేడు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. సాగునీటి విద్యుత్ కోతలు,



లో–వోల్టేజీతో మోటార్లు, స్టార్టర్లు కాలిపోయి రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావంతో ఇబ్బందుల్లో ఉన్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కోతలతో మరింత కష్టాల్లోకి నెడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, వెలిమినేడు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరూరు శ్రీశైలం, కొలను వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ మర్రి జెలంధర్ రెడ్డి, కొలను సతీష్, దేవరపల్లె సత్తిరెడ్డి, పాలెం మల్లేష్, బత్తుల నరసింహ గౌడ్, బొంతల రామకృష్ణారెడ్డి, బాలగోని రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్య, జింకల ప్రభాకర్, ఆవుల జానయ్య తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ చీరెలు ఏవీ..? మహిళలకు కాంగ్రెస్ సర్కార్ మోసం!

## సద్దుల బతుకమ్మకంటే ముందే రేషన్ కార్డులో పేరున్న ప్రతి మహిళకు చీరెలు ఇవ్వాలి

## సంగెంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

తుంగతుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): రేషన్ కార్డులో పేరున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు సద్దుల బతుకమ్మ పండుగకు



ముందే బతుకమ్మ చీరెలు అందించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని సంగెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు నిరసన చేపట్టారు. అనంతరం రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రేషన్ కార్డులో పేరున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ పండుగకు ముందుగానే చీరెలు అందించేవారని తెలిపారు.

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరం పూర్తిగా చీరెలు పంపిణీ చేయలేదని, రెండో సంవత్సరం కూడా సగం మందికే అందించిందని ఆరోపించారు.ఈ ఏడాది బతుకమ్మ పండుగ వచ్చినప్పటికీ మహిళలకు చీరెలు అందించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలను అమలు చేయకుండా మాట తప్పిందని ఆరోపించారు.మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రేషన్ కార్డులో పేరున్న ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను సద్దుల బతుకమ్మకు ముందే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మల్యాల రాములు, మాజీ సర్పంచ్ జటంగి మల్లమ్మ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ కలకోట్ల ఎల్లైజర్, నాయకులు దుబ్బాక విజయ్, బొల్లెద్దు శ్రవణ్, దుబ్బాక సామేల్, వీరయ్య, వెంకన్న, కిరణ్‌తో పాటు మహిళా నాయకులు మారతమ్మ, మరియమ్మ, నర్సమ్మ, శోభ, మల్లమ్మ, కళ్యాణి, లక్ష్మి , గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థనా మందిరాలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

## చర్చి ప్రహరీ గోడ కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## రెవ.డా.జలగం జేమ్స్ డిమాండ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14(ప్రజా జ్యోతి): సూర్యాపేట మండలం కేసారం గ్రామంలోని బేతెస్థ ప్రార్థనా మందిరం ప్రహరీ గోడను కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ చెప్పారు.2025లో సెవెన్త్ డే సంస్థ నుంచి బేతెస్థ మినిస్ట్రీస్ తరఫున భూమిని కొనుగోలు చేశామని,అప్పటి నుంచి ఇంటి నంబరు, నల్లా కనెక్షన్,విద్యుత్ మీటరు కూడా ఉన్నాయని బిషప్ ప్రభాకర్ తెలిపారు.భూమి హద్దుల విషయంలో చింత ఇంద్రయ్య




ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ.డా.జలగం జేమ్స్ డిమాండ్ చేశారు. ప్రార్థనా మందిరాల్లోకి మారణాయుధాలతో అక్రమంగా ప్రవేశించి విధ్వంసానికి పాల్పడటం దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు చట్టపరంగా వ్యవహరించాలని కోరారు.ప్రార్థనా మందిరాలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ సుమారు 20 ఏళ్ల క్రితం సెవెన్త్ డే చర్చి కోసం చింత లాలయ్య 2007లో 0.03 కుంటల భూమిని విక్రయించారని తెలిపారు.అదే సమయంలో గ్రామంలో ఒక ఎకరం భూమిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం చింత ఇంద్రయ్య పేరుతో ఉన్న భూమి పట్టా విషయంలో అభ్యంతరాలు ఉన్నాయని,చర్చి భూమిని పట్టా నుంచి తొలగించాలని ఇప్పటికే తహసీల్దార్,సూర్యాపేట ఆర్డీఓకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ఈ విషయాన్ని రూరల్ ఎస్ఐ,సీఐ,డీఎస్పీ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి, వారి సూచనలను గౌరవిస్తూ తూర్పు వైపు 12 ఫీట్లు తగ్గి,ఉత్తరం వైపు 22 ఫీట్లు పెరిగామని పేర్కొన్నారు.అయినప్పటికీ మరింతగా హద్దులు మార్చాలని ఒత్తిడి చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.చర్చికి ఇంటి నంబరు ఇచ్చినందుకు గ్రామ కార్యదర్శిని సైతం బెదిరిస్తున్నారని తెలిపారు.చర్చి భూమి వివాదంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని, ప్రార్థనా మందిరాల భద్రతకు చర్యలు తీసుకోవాలని పాస్టర్లు కోరారు.ఈ కార్యక్రమంలో బిషప్ ముల్లంగి జాకబ్ రాజు,సూర్యాపేట రూరల్ అధ్యక్షుడు పాస్టర్ యల్క ప్రభాకర్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. పంది మార్క్, ఎం. రూబెన్, బాణాల సైమన్, మామిడి క్రిస్టోఫర్, పిట్టల సామేలు, పి.వి. బోయాజ్, బొల్లెద్దు మోష, మిద్దె హెబ్రోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ అమలులో రాష్ట్రస్థాయిలో సూర్యాపేటకు అగ్రస్థానం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు ఎస్పీ నరసింహ అభినందనలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): సమాచార హక్కు చట్టం–2005 అమలులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాగా సూర్యాపేట గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌ను జిల్లా ఎస్పీ కె.నరసింహ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా





కలిసి అభినందనలు తెలిపారు.ప్రభుత్వ పాలనలో పారదర్శకత,జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు సమాచార హక్కు చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కనబరిచిన ప్రతిభకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు.కలెక్టర్ నాయకత్వంలో సూర్యాపేట జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు రావడం గర్వకారణమన్నారు.ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడం, ప్రభుత్వ శాఖల పనితీరులో పారదర్శకతను పెంపొందించడం, ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంలో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.జిల్లా అభివృద్ధి,ప్రజా సంక్షేమం,సమర్థవంతమైన పరిపాలనలో జిల్లా యంత్రాంగం మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# 108 చీరలతో కనకదుర్గమ్మ కు విశేష అలంకరణ

## మహా చండీదేవిగా అమ్మవారి దర్శనం.. మహిళల కుంకుమ పూజలు

చిట్యాల అక్టోబర్ 14 ప్రజా జ్యోతి: చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ



నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. నాలుగవ రోజు బుధవారం అమ్మవారు శ్రీ మహాచండీ దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. 108 రకముల చీరలతో అమ్మవారికి అలంకరణ జరిపారు. అల్లం గారెలు, పరమాన్నం అమ్మవారికి ప్రసాదాన్ని నివేదించారు. 108 చీరల దాత దుబ్బాక మహేందర్ రెడ్డి మాధవి దంపతులకు ఈ సందర్భంగా ఆలయ కమిటీ అభినందనలు తెలిపింది. మహిళలు కుంకుమ పూజలు జరిపారు. ఆలయ ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ నేతృత్వంలో దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో పూజాదికాలు జరిగాయి. డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, బెలిదె సత్యనారాయణ, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మరి దేవి రవి, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమార్చన, బాల బాలికలచే సరస్వతి పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. మహిళలు చిన్నారు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బుధవారం కనకదుర్గ అమ్మవారిని చిట్యాల మున్సిపల్ ఛైర్ పర్సన్ పందిరి గీత రమేష్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పందిరి శ్రీనివాసులు, చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరటుపల్లి హనుమంతు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు తో పాటు స్థానిక హెచ్.పీ గ్యాస్ డీలర్ గోవర్ధన్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం

## నిత్య కళ్యాణం లో పాల్గొన్న నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్-ఇందిరా దంపతులు

మఠంపల్లి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో నిత్య ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం ప్రాతఃకాలంలో స్వామివారికి నిత్యాభిషేకాలు,నిత్య హోమాలను ఆలయ సంప్రదాయాల ప్రకారం భక్తిపూర్వకంగా



నిర్వహించారు.అనంతరం శ్రీ స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవాన్ని దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ పవిత్ర కల్యాణోత్సవంలో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆయన సతీమణి ఇందిరా దంపతులు పీటలపై కూర్చొని పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.నిత్య కల్యాణోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు.

**110 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ:**

లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో నిర్వహించిన నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 110 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందించి దేవస్థానం సేవా కార్యక్రమాలను కొనసాగించింది.నిత్య పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవాలు, అన్నదాన కార్యక్రమాలతో మట్టపల్లి మహాక్షేత్రం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుకుంటోంది.స్వామివారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలి..!

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## చిలుకూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

మిర్యాలగూడ, అక్టోబర్ 14,( ప్రజాజ్యోతి ): సామాజిక సేవలో యువత భాగస్వాములు కావాలని మిర్యాలగూడ



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. బుధవారం డిసిసి ప్రధాన కార్యదర్శి, మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త చిలుకూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్) లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రారంభించారు.



ముందుగా జన్మదిన కేకును కట్ చేసి బాలకృష్ణకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శాలువాతో బాలు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం అంటే సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం ఆపదలో ఉన్నవారి ప్రాణం నిలుపుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో యువత ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, నూకల వేణుగోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్, దేశిడి శేఖర్ రెడ్డి, హజార్, అశోక్ నాయక్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు రూ.15 వేల ఆర్థికసహాయం



**బీర్కూర్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఉమ్మడి బీర్కూర్ మండలాల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ద్రోణవల్లి సతీష్ రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని బీర్కూర్ గ్రామ రజక సంఘం పెద్దలు ఆయనను కోరగా, తన వంతు సహాయంగా నగదును అందించారు. గ్రామ పెద్దల చేతుల మీదుగా ఈ మొత్తాన్ని రజక సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోగు పాండు, బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ పోగు నారాయణ, పీరుగొండ, ఇరాస్ సాయిలు, పడితిపు నారాయణ, పోతుల వెంకటేశం, నాగరాజు, రజక సంఘం పెద్దలు కర్రోల నగేష్, నెల్లూరి బాలయ్య, చాకలి బాలయ్య, రాందాస్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగంపై సమీక్ష

● జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)** ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద బడ్జెట్ విడుదల, ఇప్పటివరకు చేసిన ఖర్చులు, నిధుల వినియోగం, వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల అమలు తీరు, పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. శాఖల వారీగా నిధుల కేటాయింపులు, ఖర్చుల వివరాలను పరిశీలించి, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై



చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, శిక్షణ కలెక్టర్ రవి తేజ, జిల్లా ప్రణాళిక అధికారి రఘునందన్, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, మత్స్యశాఖ అధికారి లాయక్ మోయినుద్దీన్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేష్ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అడుగంటిన నాయికోటి కుంట నీరు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 14** లింగంపేట మండలంలోని బాణాపూర్ గ్రామం లో గల నాయికోటి కుంట పూర్తిగా అడుగంటి పోయింది, తీవ్రమైన ఎండల తీవ్రతతో కుంటలో నీరంతావిరైపోయి నేల నెర్రలు బారింది, అడవి వైపు వెళ్లే మూగ జీవాలకు, పశువులకు ఇది ప్రధాన నీటి వనరుగా ఉండేది, దాహార్తి తీర్చుకోవడానికి నీరు లభించక మూగజీవాలు, పక్షులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.

## అల్పాహార పథకం ఏర్పాట్లు వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహార పథకం అమలుకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి. కేంద్రీకృత వంటశాల ఏర్పాటుకు ఏడు రోజుల్లోగా గోదాంను ఖాళీ చేయాలి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే పథకం అమలుకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పథకం అమలు, ఆహార తయారీ, సరఫరా, మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షించారు. ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో ప్రాథమిక పూర్వ విద్య నుంచి పన్నెండో తరగతి వరకు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇందులో భాగంగా పాల్వంచ వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో కేంద్రీకృత వంటశాల ఏర్పాటు చేసే అంశంపై అధికారులతో చర్చించారు. పాల్వంచ వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో ప్రస్తుతం నిల్వ ఉన్న ధాన్యాన్ని ఏడు రోజుల్లోగా ఖాళీ చేయించి, కేంద్రీకృత వంటశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారాన్ని సకాలంలో అందించేందుకు అవసరమైన వసతులు, ఆహార తయారీ, సరఫరా ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరాలు, విద్య, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పథకం అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాణాపూర్ గ్రామ విద్యార్థి ప్రతిభ, సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 14** ఈనెల 11, 12, 13వ తేదీలలో స్కూల్ గేమ్స్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో లింగంపేట మండలంలోని బాణాపూర్ గ్రామానికి చెందిన గొల్ల ఎంబటి తేజ అనే ఏడవ తరగతి విద్యార్థి ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు, తేజ కామరెడ్డి జిల్లా కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు,బాణాపూర్ గ్రామానికి చెందిన గొల్ల ఎంబటి వెంకట్ రాములు, లతా దంపతుల కుమారుడైన తేజ యోగాసనం విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించి పలువురి ప్రశంసలు అందుకున్నాడు ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ తన పాఠశాలలో యోగ టీచర్ గౌమతి సహకారంతో తాను స్టేట్ లెవెల్ లో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు, రాష్ట్రస్థాయి యోగాసనం పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన గొల్ల ఎంబటితేజను లింగంపేట మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్, .ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల మండల కమిటీ అధ్యక్షుడు వంజరి ఎల్లమయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దుర్శెట్టి అశోక్, బాణాపూర్ తాండ గ్రామ సర్పంచ్ పీర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

● ఆర్ అండ్ బీ అధికారులకు 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రవణ్ వినతి



**జహీరాబాద్, అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గంలోని తాండూర్, మొగుడంపల్లి, కోహీర్ రహదారులు గుంతల మయంగా మారి వాహనదారులు, ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారుల దుస్థితి కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ,ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని ఆయా మార్గాల్లో వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు రోడ్లు, భవనాల (ఆర్అండ్బి) శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని శ్రవణ్ కోరారు.

## చదువుతో పాటు వృత్తి విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

● సృజన మేకోవర్స్‌లో టిజిఆర్ జెసి హోతీ (కెట) విద్యార్థులకు దసరా ఇంటర్న్‌షిప్ శిక్షణ




**జహీరాబాద్, అక్టోబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ జహీరాబాద్ మండల హోతీ విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లా, టిజిఆర్ జెసి హోతీ (కె) పాఠశాలకు చెందిన విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్‌నెస్ వృత్తి విద్యలో భాగంగా దసరా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని జహీరాబాద్ లోని సృజన మేకోవర్స్‌లో నిర్వహిస్తున్నారు. విద్యార్థులు పాఠ్యపుస్త కాలకే పరిమితం కాకుండా, వృత్తి పరమైన నైపుణ్యా లను ప్రత్యక్షంగా నేర్చుకొని భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ. ఈ కార్యక్రమానికి ఎంతో సహకారం అందిస్తూ, విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యను అభ్యసించడం ఎంతో అవసరమని తెలియజేసి వారిని ప్రోత్స హించారు. వృత్తి విద్యా శిక్షకురాలు టి. భార్గవి ఆధ్వర్యంలో విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంటున్నారు. విద్యార్థు లకు బ్యూటీ అండ్ వెల్‌నెస్ రంగంలో ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తులు, వాటి వినియోగం, థ్రెడింగ్, వ్యాక్సింగ్, డీ - టాన్ ఫేషియల్, హెన్నా అప్లికేషన్ వంటి అంశాలపై దశల వారీగాశిక్షణ అందిస్తున్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని ఆసక్తిగా నేర్చుకుంటూ ప్రాక్టికల్ అనుభవాన్ని పొందు తున్నారు. ఈ కార్యక్రమాన్ని వృత్తి విద్యా సమన్వయకర్త చైతన్య సందర్శించి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించారు. వృత్తి విద్య ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మ కత, పనిపట్ల బాధ్యత, స్వయం ఉపాధిపై ఆసక్తి పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.




## పీఏసీ కమిటీ సమావేశంలో 54 ఎజెండా అంశాలకు ఆమోదం

● రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి
● రుణాల మంజూరు, వసూళ్లు, డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి
● బ్యాంకు కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలి ● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-** జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో మంజూరు చేయడంతో పాటు, రుణాల వసూళ్లు, డిపాజిట్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బుధవారం సంగారెడ్డిలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, బ్యాంకు పర్సన్ ఇన్ చార్జి కమిటీ చైర్మన్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన పీఐసీ సమావేశం, జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ (డిఎల్ఎం ఆర్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పర్సన్ ఇన్ చార్జి కమిటీ సమావేశంలో 54 ఎజెండా అంశాలకు కమిటీ ఆమోదం తెలిపింది. అనంతరం నిర్వహించిన జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ రివ్యూ కమిటీ సమావేశంలో బ్యాంకు కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలు, రుణాల మంజూరు, రుణాల వసూళ్లు, డిపాజిట్ల సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పంట రుణాలు, ఇతర రుణ సదుపాయాలను సకాలంలో అందించాలని తెలిపారు. మంజూరు చేసిన రుణాల వసూళ్లను వేగవంతం చేసి, నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకులో డిపాజిట్లను పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, రైతులు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలను సులభతరంగా, పారదర్శకంగా అందించాలని సూచించారు. బ్యాంకు ఆర్థిక పరిస్థితి, వ్యాపార లావాదేవీలు, నిర్దేశిత లక్ష్యాల సాధనలో పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, బ్యాంకు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. బ్యాంకు అభివృద్ధితో పాటు రైతుల ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, రికవరీ శాతం తక్కువగా ఉన్న రామాయంపేట, సంగారెడ్డి లోకల్ బ్రాంచ్, ఝరాసంగం, శంకరంపేట-ఆర్, సిద్దిపేట-2 శాఖల అధికారులకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ బ్యాంకు సీఈఓ ఎం. సురేష్, నాబార్డ్ డీడీఎం ఎం.వి. కృష్ణ తేజ, జనరల్ మేనేజర్లు కె. జనార్ధన్, జి. శ్రీనివాస్, డీజీఎంలు కె. చంద్రశేఖర్ రెడ్డి, ఎం. రమేష్, ఏజీఎంలు జి. యాదగిరి, జి. శ్రీనివాస్, కె. వెంకటేశం, ఎల్. సంగమేశ్వర్, ఎ. కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌ల ఉచిత వైద్య శిబిరం విజయ వంతం..! అభినందించిన జిల్లా కలెక్టర్

● వైద్య నిపుణులతో ప్రత్యేక పరీక్షలు ● ఉచితంగా మందుల పంపిణీ



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం సంగారెడ్డిలో బుధ వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొని....అభినందించారు.నిత్యం పని వత్తిడి లో ఉండే జర్నలిస్టు లు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కుటుంబాన్ని మంచిగా చూసుకోవాలని సూచించారు. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. సంగారెడ్డి సన్రైజ్ హాస్పిటల్, రథ సారథి దినపత్రిక సహకారంతో శిబిరం జరిగింది.టీయూడబ్ల్యూజే-ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె ఫైసల్ మాట్లాడుతూ తమ యూనియన్ రాష్ట్ర శాఖ గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించింది అన్నారు అదే స్ఫూర్తితో సంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. టియుడబ్ల్యూ జే-ఐజేయు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం స్ఫూర్తితో సంగారెడ్డి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి వికాసానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ఎంతో గొప్ప ఆలోచనతో ఈ శిబిరాన్ని నిర్వహించింది అని అన్నారు. వారికి సన్ రైజ్ హాస్పిటల్, రథసారధి పత్రిక వారు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో జర్నలిస్టులు నిత్యం అనేక వత్తులకు గురవుతున్నారని అన్నారు. అందువల్ల తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, తద్వారా తగిన మందులు చికిత్స చేయించుకోవాలని పేర్కొన్నారు.

**స్మాల్ అండ్ మీడియం**

అధ్యక్షుడు మహమ్మద్ సిద్దిఖ్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు జర్నలిస్టులతో పాటు కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడం ద్వారా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిసిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్ మాట్లాడుతూ నిర్వాహకులతో పాటు ప్రతి ఒక్కరు సహకరించడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతం అయ్యిందని తెలిపారు. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో, సన్‌రైజ్ ఆసుపత్రి, రథసారథి తెలుగు దినపత్రిక సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతో పాటు అందుబాటులో ఉన్న మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, చిన్న, పెద్ద దినపత్రికలు, కేబుల్ మీడియా, సామాజిక మాధ్యమాల ప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. డి పి ఆర్ ఓ విజయలక్ష్మి అడిషనల్ డిపిఆర్ఓ ఏడుకొండలు, టి ఎన్ జీ ఓ సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు జావిద్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఇతర నేతలు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, యాదవ రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. సన్ రైజ్ హాస్పిటల్ అధినేత స్వామి గౌడ్, రథసారధి ఎండి సంతోష్ గౌడ్ తో పాటు సాక్షి సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ బాల ప్రసాద్, ఆంధ్రప్రభ సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ రాజు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రభాకర్,టియుడబ్ల్యూ జే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు మతీన్ , మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్,ఎలక్ట్రాన్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, ఉపాధ్యక్షుడు హెచ్ఎంటీవీ శ్రీనివాస్,కోశాధికారి సిద్ధూ జైన్, సీనియర్ జర్నలిస్టు మసూద్,స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి లక్ష్మణ్ ఉపాధ్యక్షుడు నజీర్, టియుడబ్ల్యూజే ఐజేయు నేతలు హిమాయత్, ఇర్ఫాన్, రాజేశ్వర్ ,దినేష్ నాయక్, శ్రీకాంత్, మహేష్ గౌడ్, కొండాపూర్ రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీ ఏర్పాటు

★ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడపల కృష్ణారెడ్డి



**ములుగు,అక్టోబర్14(ప్రజాజ్యోతి)** ములుగు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం కోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడపల కృష్ణారెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గుప్తా తో కలిసి బండ మైలారం గ్రామ అధ్యక్షుడిగా రాజు,వైస్ ప్రెసిడెంట్ గా ఆంజనేయులు,గ్రామ యువజన



విభాగం అధ్యక్షునిగా సుదర్శన్,బండ తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాజాగౌడ్,వైస్ ప్రెసిడెంట్ గా రహీం,జనరల్ సెక్రెటరీ శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రెసిడెంట్ తమ్మలి శ్రీనివాస్, నాయకులు శ్రీధర్ రెడ్డి,శంకర్ రెడ్డి,కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శశికాంత్ రెడ్డి,జిల్లా నాయకులు నరసింహారెడ్డి,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మణి పవన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం చేస్తున్న కృషి,అందిస్తున్న సంక్షేమ పథకాలను బలంగా ప్రజల వద్దకు తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి కృషి చేయాలని కోరారు.

# జర్నలిస్టు శివకుమార్ కుమారుడి నామకరణ వేడుక

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 14 (ప్రజాజ్యోతి):** జర్నలిస్టు అన్నిమల్లె శివకుమార్ కుమారుడి నామకరణ మహోత్సవం బుధవారం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్యతో పాటు పలువురు ప్రముఖులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, అనంతసాగర్ మాజీ సర్పంచ్ మెట్ల శంకర్, ప్రతిపక్షం నెట్‌వర్క్ ఇన్‌చార్జి మైసారెడ్డి తదితరులు వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి



నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## శ్రీరామ్ యూత్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత 18వ వార్షికోత్సవం

★ మహా చండి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**మిరుదొడ్డి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి )** శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత 18వ వార్షికోత్సవం. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత 18వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.





నాలుగో రోజు మహా చండి అలంకరణలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. 18 సంవత్సరాల నుండి దుర్గామాత వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు వేద పండితులు మనోహర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పండాలని అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నామన్నారు.

# మర్పడగలో పశు వైద్య శిబిరం

**కొండపాక అక్టోబరు 14 (ప్రజా జ్యోతి):-** కొండపాక మండలం మర్పడగ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకారం బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద పశువులకు చికిత్సలు చేసి మందులు ఇచ్చారు. ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు మందులు అందజేశారు. దుద్దెడ పశు వైద్యశాల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పీతాంబరం , సిబ్బంది కిషన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ ల 17 నా రాయపోల్‌లో జరిగే
# బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

★ బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ సభ్యులు

**దౌల్తాబాద్, అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద "బహుజన బతుకమ్మ " కరపత్రాన్ని ఆవిష్కరించిన రైతు కూలి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బోనాల స్వామి, కార్యదర్శి సూరంపల్లి మహేందర్ . బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 17న జరగబోయే బహుజన బతుకమ్మ కరపత్రాన్ని విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విమలక్క వస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ అనేది తెలంగాణ ప్రతీక అని,ఆత్మగౌరవానికి సంబంధించినదని తెలిపారు. బతుకమ్మ అనేది హార్వెస్ట్ ఫెస్టివల్ అని కూడా చెప్పారు. తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను ఎత్తి పట్టిన బతుకమ్మ రాష్ట్ర సాధన వరకే పరిమితం కాకుండా తెలంగాణంతా జరుగుతుందన్నారు. తెలంగాణ కోట్లాది ప్రజల ఆకాంక్షలను ఎత్తిపడుతూ ప్రతి సంవత్సరం ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను ఒక అంశంగా తీసుకొని రాష్ట్రమంతా ఒక ఉద్యమంగా మలిచింది బహుజన బతుకమ్మ. అలా తెలంగాణ రాష్ట్రంలో నల్లమలలోని యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా, దామగుండాలను కాపాడాలంటూ, వెలివాడలు ఊరి వాడలు కావాలని ఇలా అనేక సమస్యలను లేవనెత్తుతూ వచ్చిందన్నారు బహుజన బతుకమ్మ. అలా ఇప్పుడు పదహారు సంవత్సరంలోకి అడుగుపెడుతున్న బహుజన బతుకమ్మ ఈ సారి గ్రామీణ ఉపాధి,స్వయం సమృద్ధి – జెన్ జీ ఆకాంక్షలనెట్టిపడుతూ రాష్ట్రమంతా ఒక సాంస్కృతిక,ప్రజా ఉద్యమానికి బహుజన బతుకమ్మ



పూనుకుందన్నారు. రాష్ట్రంలో ముంచెత్తుతున్న ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి చెరువు కుంటల పునరుద్ధరణతో శాశ్వత నీటి ఎద్దడి నివారణ ఉపాధి కల్పనకై దృఢంగా పోరాడుతూ అవినీతి నిరుద్యోగం అధిక ధరలపై పోరాడుతూ విద్య ,వైద్య రంగాలు ప్రభుత్వ నిర్వహణలో ఉండాలని ఉద్యమిస్తున్న జెన్ జీ కి సంఘీభావంగా నిలవాలన్నారు. వెలివాడలు కాదు తొలివాడాలని ప్రకటించి ఊరు–వాడలు కలిసికట్టుగా ఆడుకుందాం. పాడుకుందాం. పంచభూతాలను కాపాడే వాళ్లు బహుజనులు– కబళించే వాళ్లు బహుళ జాతి కంపెనీలని అనుకుందామన్నారు.. రాయపోల్ ఈ నేల 17 నా బహుజన బతుకమ్మ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతి సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుడుం స్వామి,తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ టి యు ఎఫ్ నాయకులు మేకల రాములు, వివిధ సంఘాల నాయకులు కె మహేందర్, బాలన్న, కుమార్, యాదగిరి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం

★ అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత ★ అమ్మవారి కృపకు పాత్రులు కావాలి.. గ్రామవాసి దుబ్బరాజోల్ల సంపత్

**మిరుదొడ్డి, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి):** అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని గ్రామవాసి దుబ్బరాజోల్ల సంపత్ అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ సమితి, హిందూ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవార్ల వద్ద బుధవారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ సమితి ఆధ్వర్యంలో, నూతన బస్టాండ్ వద్ద హిందూ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవార్ల సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా దుబ్బరాజోల్ల సంపత్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమివ్వడం ఎంతో విశేషమన్నారు. ఈ







పవిత్రమైన రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో పుణ్యప్రదమైన కార్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకుని అమ్మవారిని దర్శించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆ తల్లి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

**వైభవంగా కుంకుమార్చన**



మండల కేంద్రంలోని రామాలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమాన్ని పురోహితులు రాజ పున్నయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కుంకుమార్చనలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి అనుగ్రహం తమ కుటుంబాలపై ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.

**ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం**

శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఆలయాలు, అమ్మవారి మండపాలు భక్తులతో సందడిగా మారుతున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మరోవైపు బతుకమ్మ, దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. అమ్మవారి ఉత్సవాలతో మిరుదొడ్డి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# సద్దుల బతుకమ్మకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

★ జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట,అక్టోబర్ 14 ,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. బుధవారం సిద్ధిపేట పట్టణంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, మచ్చవానికుంట, నర్సాపురం చెరువు, రంగదాంపల్లి చెరువుల వద్ద పండుగ ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రత తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కోమటి చెరువు వద్ద పారిశుధ్య నిర్వహణలో లోపాలు గుర్తించిన కలెక్టర్ సంబంధిత ఇన్‌చార్జిలు, పర్యాటక శాఖ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పండుగ నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, సద్దుల బతుకమ్మ నాటికి చెరువు పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని ఆదేశించారు. పర్యాటక, మున్సిపల్ శాఖల అధికారులు





సమన్వయంతో పనిచేస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. చెరువుల వద్ద ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలు పడవేయకుండా తగిన సంఖ్యలో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి మహిళలు, చిన్నారులు, వృద్ధులు ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సద్దుల బతుకమ్మ వరకు ప్రతిరోజూ స్థానిక మహిళలు నిర్వహించే బతుకమ్మ వేడుకల అనంతరం పేరుకుపోయే పూలు, ఇతర వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతాల్లో రహదారుల నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాలు, పారిశుధ్యంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో బారికేడ్లు, తగిన వెలుతురు, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాదాల నివారణకు పోలీసు, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా బతుకమ్మ వేడుకలు సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. ఈ పర్యటనలో మున్సిపల్ డీఈ ప్రేరణ, సంబంధిత శాఖల సిబ్బంది, పోలీసు అధికారులు, స్థానిక వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన చోటే అంబేడ్కర్ విగ్రహం పునఃప్రతిష్ఠ

★ అనుమతుల పేరుతో విగ్రహాన్ని తొలగించడం సరికాదు ★ జీవో 18 ను రద్దు చేయాలి
★ అక్టోబర్ 14 అంబేద్కర్ బౌద్ధం స్వీకరించిన రోజే విగ్రహం పున ప్రతిష్ట
★ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సిద్దిపేట జిల్లా సభ్యులు శంకర్



**దౌల్తాబాద్, అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి )** అనుమతుల పేరుతో తొలగించిన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థలంలో దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో పునఃప్రతిష్ఠించామని, అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సిద్దిపేట జిల్లా సభ్యులు, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలో బౌద్ధ ఆచారం ప్రకారం అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన చోటే పునప్రతిష్టించారు. ఈ సందర్భంగా పి. శంకర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేందుకు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని అనుమతుల పేరుతో తొలగించడం బాధాకరమన్నారు. దేశంలో అనేక ప్రాంతాల్లో వివిధ మహనీయుల విగ్రహాలు ఉన్నప్పటికీ, అంబేద్కర్ విగ్రహాల విషయంలోనే అనుమతుల నిబంధనలను ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావిస్తున్నారని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ ఎదుట అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల పంచాయతీ గౌరవం మరింత పెరుగుతుందన్నారు. రాష్ట్ర శాసనసభతో పాటు దేశ పార్లమెంటు ప్రాంగణంలోనూ అంబేద్కర్ విగ్రహాలకు ఉన్న ప్రాధాన్యతను అధికారులు గుర్తించాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ప్రజల హక్కులను గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడాన్ని దళిత, బహుజన సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, విగ్రహాల ఏర్పాటు విషయంలో వివక్ష చూపకూడదని స్పష్టం చేశారు. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి అమలులో ఉన్న జీవో 18ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు మరోసారి అంబేద్కర్ విగ్రహాలను తొలగించే చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ముత్యంపేట గ్రామంలో తొలగించిన విగ్రహాన్ని తిరిగి అదే స్థలంలో బౌద్ధ ఆచారం ప్రకారం పునఃప్రతిష్ఠించడం ద్వారా అంబేద్కర్ ఆశయాల పట్ల తమ నిబద్ధతను చాటుకున్నామని పి. శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు, ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, మాల మహానాడు దౌల్తాబాద్, రాయపోల్ మండలాల అధ్యక్షులు బొల్లం రాజేష్, సోక్కం స్వామి, నాయకులు గజ్వేల్ రామచంద్రం, పుట్ట రాజు, ఉషనగల శ్రీనివాస్, వెంకటేష్, శ్రీకాంత్, పరశురాములు, కరుణాకర్, ప్రవీణ్, మహేష్, స్వామి, ప్రశాంత్, నర్సింలు, రాజయ్య, దుర్గయ్య, మీన, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాచండిక మాత
# అలంకారంలో రేణుక ఎల్లమ్మ

★ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు
★ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**కొండపాక, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** –కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు అమ్మవారు మహాచండిక మాత అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దివ్య అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలు, అమ్మవారి భక్తిగీతాలతో మారుమోగింది. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

## పరిగి 16వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

నూతన గృహాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్




పరిగి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. దోమ వరలక్ష్మి--శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇంటిని మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఈ ఇల్లు నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరులో ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. నూతన గృహంలోకి అడుగుపెడుతున్న వరలక్ష్మి--శ్రీనివాస్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్లు బాదం అఖిల్, శ్రీనివాస్, ఆరిఫ్ పటేల్, చంద్రయ్య, ఎజాజ్, యూసుఫ్, కోఆప్షన్ సభ్యుడు ఆనం ఆంజనేయులు, పీఏసీఎస్ డైరెక్టర్ చిన్న నరసింహులు, మాజీ కౌన్సిలర్ మల్లేష్, సర్వర్, ఠాగూర్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, కుడుముల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దోమ శ్రీనివాస్, రాజశేఖర్, వంశీ, శ్రీకాంత్, ప్రకాష్, చింటూ, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## వన్ డే - వన్ వార్డ్"లో నార్సింగి వార్డు-124లో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యటన

- అరుణోదయ కాలనీలో ప్రజల సమస్యపై ప్రత్యక్ష సమీక్ష
- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
- నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి





రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. వన్ డే-వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్-45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి అరుణోదయ కాలనీ, నార్సింగి వార్డు నం.124లో పర్యటించారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బందితో మాట్లాడి ప్రాంతంలో నెలకొన్న పౌర సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పర్యటనలో వివిధ ప్రాంతాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పౌర మౌలిక వసతుల పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా అరుణోదయ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులు చేపట్టాల్సిన అవసరాన్ని పరిశీలించారు. పనిచేయని, తగినంత వెలుతురు ఇవ్వని వీధి దీపాలపై ఫిర్యాదులు స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. అవసరమైన చర్యలు చేపట్టాలని శానిటేషన్/వెటర్నరీ విభాగానికి సూచించారు. రోడ్డును ఆక్రమించి కట్టిన ర్యాంపులు, పారపేట వాల్స్, ఇతర కట్టడాలను తొలగించాలని సూచించారు. మెరుగైన వెలుతురు, భద్రత కోసం అవసరమైన ప్రాంతాల్లో సింగిల్ ఆర్మ్ స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటుపై పరిశీలించారు.ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఫాగ్గింగ్ చేయాలని సూచించారు.

స్థానిక ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, సాంకేతికంగా సాధ్యమైన మేరకు, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. గుర్తించిన ప్రాంతాలను ఇంజినీరింగ్, శానిటేషన్, ఇతర ఫీల్డ్ సిబ్బంది వెంటనే పరిశీలించి అవసరాలను అంచనా వేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ కార్తీక్, ఎస్యూఎం డీఈ అన్వేష్ రెడ్డి, ఏఈలు శ్రీనేష్, సంతోష్, వార్డ్ ఆఫీసర్ మంజుల, బిల్ కలెక్టర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీ హోమం




మేడిపల్లి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) : జై హనుమాన్ యూత్ అసోసియేషన్, బుద్ధనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా బుధవారం భవానీమాల్ దారుల్లో ఘనంగా చండీ హోమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతున్న నిర్వాహకులు, లోకకళ్యాణం కోసం, వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చండీ హోమం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, బొట్టు రమేష్, జలంధర్ రెడ్డి, యాదగిరి గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి, ఎన్ మల్లేష్, నరేందర్, లెనిన్ రెడ్డి, ప్రమోద్, రాజశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కృష్ణ, సతీష్ బాబు, రఘు, సాయి పవన్, గణేష్, ప్రవీణ్, సురేష్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026పై రాజకీయ పార్టీలతో సమావేశం

- నోటీసులు, విచారణలు, క్లెయిమ్‌లు - అభ్యంతరాల పరిష్కారంపై చర్చ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ఫారం-18పై అవగాహన



పరిగి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం పరిగి తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పరిగి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్‌ఓ) యం వాసు చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నోటీసులు, విచారణల నివేదికలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలపై చర్చించారు. ఓటరు జాబితాలోని తార్కిక లోపాలు, వివరాల్లో అసమానతలు, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఓటర్ల వివరాలను ధ్రువీకరించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల నుంచి ఫారం--6, ఫారం--8 దరఖాస్తులను సంబంధిత ప్రకటన పత్రాలతో సహా స్వీకరించి, ఎన్నికల వ్యవస్థలో నమోదు చేయాలని తెలిపారు.

నోటీసులు జారీ చేసిన మ్యాపింగ్ కాని ఓటర్లు, ఇతర లోపాల కేటగిరీలోని ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లకు (బీఎల్ఏలు) అందజేసే అంశంపై చర్చించారు.

**నోటీసులపై విచారణకు సహకరించాలి :**

వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, విదేశాల్లో ఉన్న ఓటర్లకు సంబంధించిన విచారణల విషయంలో నిబంధనల ప్రకారం వారి కుటుంబ సభ్యులు అవసరమైన పత్రాలను సమర్పించే అంశాన్ని వివరించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నోటీసులు అందుకున్న ఓటర్ల ఇళ్లకు వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించి, బీఎల్ఓ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అర్హులైన సందర్భాల్లో ఓటర్లు స్వయంగా ఎన్నికల నమోదు అధికారి లేదా సహాయ ఎన్నికల నమోదు అధికారి ఎదుట హాజరుకావాల్సిన అవసరం నుంచి మినహాయింపు ఉంటుందని వివరించారు.

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ఫారం--18 :**

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫారం--18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేందుకు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 6, 2026 వరకు దరఖాస్తులు సమర్పించాలని సమావేశంలో వివరించారు. నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసం కలిగి ఉండి, 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్ల ముందు డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత సాధించిన భారతీయ పౌరులు అర్హత నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సంబంధిత నియమిత అధికారి, తహశీల్దార్ కార్యాలయం లేదా సహాయ ఎన్నికల నమోదు అధికారి కార్యాలయంలో నేరుగా దరఖాస్తు సమర్పించడంతోపాటు, అందుబాటులో ఉన్న అధికారిక ఆన్‌లైన్ విధానం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదు ప్రక్రియలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరారు.

# కాల్వల ఆధునీకరణకు శ్రీకారం




యాలాల్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి : యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి ఆయకట్టు జలకళ సంతరించుకోనుంది. బుధవారం రూ.5.71 కోట్లతో కాల్వల ఆధునికీకరణకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. జుంటుపల్లి ప్రాజెక్ట్ ఎడమ, కుడి కాల్వల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ... కోట్పల్లి ప్రాజెక్ట్ ను దాదాపు 100 కోట్లతో పనులు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ఆ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. జుంటుపల్లి ప్రాజెక్ట్ పనులను 5.71 కోట్లతో పనులు ప్రారంభించామన్నార. రైతులకు చివరి ఆయకట్టు వరకు నిరందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నియోజకవర్గంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా సాగునీటి రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. జుంటుపల్లి ప్రాజెక్ట్ ఎడమ, కుడి కాల్వల ఆధునీకరణతో సాగునీటి వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. కాల్వల ఆధునీకరణతో నీటి వృథాను తగ్గించి, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు.రైతులకు సాగునీటి కష్టాలను తగ్గించి, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు తప్పకుండా కృషి చేస్తామన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సాగునీటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం, పొలాల్లో పచ్చదనం నింపడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. గత పాలకులకు జుంటుపల్లి ప్రాజెక్ట్ కాలువల పునరుద్ధరణ పనులపై ధ్యాసే లేదన్నారు. తాండూరు రైతులకు సాగు నీరు అందిం4చాలనే సోయి లేదనైనారు. జుంటుపల్లి ప్రాజెక్ట్ కోసం ఇంకా ఎన్ని నిధులైన తెచ్చి పనులు పూర్తి చేసి ఆయకట్టు రైతులందరికీ సాగునీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీవాణిఏఎంసి చైర్మన్ వడ్డే శ్రీనివాస్. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారా సింగ్. యాలాల్సహకార సంఘం అధ్యక్షులుఅనిల్ కుమార్ . జిల్లా మత్స్యకార సంఘం చైర్మన్ శ్రీధర్ మండల అధ్యక్షుడు మహిపాల్ పిఐసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు భీమయ్య సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివయ్య ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంకటయ్య వివిధ గ్రామ సర్పంచులు హనుమంతు ముది అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బహుజన వీరుడు పండుగొల సాయన్న విగ్రవిస్కరణ





- నవపేట్‌లో పండుగల సాయన్న కాంచన విగ్రహ ఆవిష్కరణకు కొత్తపల్లి నుంచి భారీగా తరలివెళ్లిన ముదిరాజ్‌లు
- పండుగొల సాయన్న చరిత్రను భావితరాలకు తెలియజేయాలి కొత్తపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 14 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామం నుంచి మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించిన బహుజన వీరుడు పండుగొల సాయన్న కాంచ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గ్రామస్తులు,ముదిరాజ్ సంఘం నాయకులు భారీ ఎత్తున తరలివెళ్లారు.పండుగొల సాయన్న చేసిన పోరాటాలు,ఆయన ధైర్యసాహసాలు,పేద ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.పండుగొల సాయన్న కేవలం ఒక వ్యక్తి కాదని,అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి,ధైర్యసాహసాలకు ప్రతీక అని పేర్కొన్నారు.సమాజంలో అన్యాయాలను ఎదిరించి,పేద ప్రజల పక్షాన నిలిచిన వీరుల చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పండుగొల సాయన్న పేరు వినగానే ధైర్యం,తెగువ,పోరాట స్ఫూర్తి గుర్తుకొస్తాయని పేర్కొన్నారు.అలాంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా వారి చరిత్రను భవిష్యత్ తరాలకు అందించవచ్చని తెలిపారు.విగ్రహాలు కేవలం రాతి,లోహపు ప్రతిరూపాలు మాత్రమే కాదని, అవి సమాజానికి స్ఫూర్తినిచ్చే చారిత్రక గుర్తులని అన్నారు.బహుజన వీరుల త్యాగాలను, పోరాటాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ముదిరాజ్ సమాజంతో పాటు అన్ని బహుజన వర్గాల ప్రజలు ఐక్యంగా ఉంటూ విద్య, సామాజిక అభివృద్ధి,ఆత్మగౌరవం కోసం కృషి చేయాలని సూచించారు.కొత్తపల్లి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివెళ్లడం పండుగొల సాయన్నపై గ్రామస్తులకు ఉన్న గౌరవాన్ని, అభిమానాన్ని చాటిచెప్పిందని పేర్కొన్నారు.మహనీయుల చరిత్రను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎడ్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ముదిరాజ్ సంఘ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్,గ్రామపంచాయతీ సిబ్బంది వాడు సభ్యులు కటికే యధిలాల్,కర్నే రాములు, జంబుల రఘు,జోగు కృష్ణయ్య, జోగు శ్రీనివాస్,కర్నే అంజయ్య, ఎడ్ల మన్యం,మత్స్యకారుల సంఘం అధ్యక్షులు జంబుల అనంతయ్య,దుబిలి రాములు,పుట్ట గోపాల్,జుంగోజి,దారమోని చెన్నయ్య, దుబాయ్ శీను,ఇప్పపల్లి గోపాల్ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి



- నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్పూర్ డివిజన్‌లో 606 లక్షల నిధులతో సిసి
- రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన




రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి) : రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్పూర్ డివిజన్‌లో 606 లక్షల నిధులతో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాజు చంద్ర నగర్ నియోజకవర్గంలో కోట్లాది నిధులు తీసుకువచ్చి అన్ని డివిజన్లో మౌలికవస్తులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి పైప్లైన్లను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. నూతనంగా చేపట్టిన సిసి రోడ్లు అనుకొని డ్రైన్ నుంచి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా త్వరగా అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇంకా డివిజన్లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను మరిన్ని నిధులు తీసుకువచ్చి అంచలంచలుగా అభివృద్ధి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సాగర్ గౌడ్, కాలనీ అసోసియేషన్ నాయకులు, మహిళలు, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మనోవికాస కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



బంట్వారం, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని మనోవికాస కేంద్రంలో బుధవారం నాడు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీడీవో రాములు పాల్గొని కార్యక్రమాన్ని సందర్శించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాములు మాట్లాడుతూ,,,, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాలని పేర్కొన్నారు. మహిళలంతా కలిసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఆనంద్, సీసీలు రాంరెడ్డి, ప్రకాష్, నరసింహులు, లక్ష్మణ్, మనో వికాస కేంద్రం సిబ్బంది శశికళ, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పేదింట సంతోషాల వెలుగులు..

- నాగసముందర్‌లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి



ధారూర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ధారూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తపల్లి విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం పరిధిలోని నాగసముందర్ గ్రామంలో సారా పెంటోజి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తమ తరఫున చిన్న కానుకగా నూతన వస్త్రాలను పంపించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరికొంతమంది అర్హులైన పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, బాలకృష్ణ, రాము యాదవ్, వార్డు సభ్యులు రవీందర్, శ్రీశైలం, శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగ కార్మికుల నిర్వహణకు యాప్ ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) : నిర్మాణ రంగ కార్మికుల నిర్వహణ కోసం రూపొందించిన ఏఐ ఆధారిత క్యాప్‌టెక్ ఇ-ఫోర్స్ యాప్‌ను క్యాప్‌టెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పునః ప్రారంభించినట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ అశుతోష్ కత్యాల్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. భారత దేశంలో రూపొందించిన ఈ యాప్ ద్వారా కార్మికుల నియామకం, వర్క్ ఆర్డర్లు, రోజువారీ పురోగతి నివేదికలు, బిల్లుల ట్రాకింగ్, చెల్లింపులను సులభంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా 30కి పైగా ప్రాజెక్టుల్లో 5 వేల మందికి పైగా లేబర్ కాంట్రాక్టర్లతో ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తోందని తెలిపారు. సుమారు 5 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా రూపొందించిన ఈ యాప్ కంపెనీల ఈఆర్‌పీ వ్యవస్థలతో అనుసంధానం అవుతుందని తెలిపారు. ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, బంగ్లా భాషల్లో అందుబాటులో ఉందని తెలిపారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ముక్కామల అచ్యుత రామ శర్మ



ఎల్బీనగర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) : భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్, సూర్యాపేట ఇన్‌చార్జి పాలకుర్తి శేషగిరిరావు కలిసి కార్మిక సంక్షేమ పథకాల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ముక్కామల అచ్యుత రామ శర్మను నియమిస్తూ బుధవారం నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా అచ్యుత రామ శర్మ మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కార్మిక విభాగాన్ని విస్తరిస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై కార్మికులకు అవగాహన కల్పించి వారు లబ్ధి పొందేలా కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ-ఆఫీస్' విధానంపై ఆన్‌లైన్ శిక్షణ

### జూమ్ శిక్షణలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు.

కరీంనగర్, అక్టోబర్ 14( ప్రజాజ్యోతి ):
నగరపాలక సంస్థ పరిపాలన మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు బుధవారం "ఈ-ఆఫీస్" ఇంప్లిమెంటేషన్ పై కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగ సిబ్బంది కి ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం నుండి జూమ్ యాప్ ద్వారా ఈ ఆఫీస్ శిక్షణను ఇచ్చారు.




కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ ఆన్‌లైన్ సమావేశానికి నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు హాజరయ్యారు. ఆఫీసు కార్యకలాపాలను వేగవంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన విధి విధానాలపై అవగాహన పెంపొందించుకున్నారు. హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం నుండి ఈ-ఆఫీస్ ప్రాజెక్ట్ అసోసియేట్ జి. మాలతి ఆన్‌లైన్ ద్వారా హాజరై ఉద్యోగులకు ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. ఫైళ్ల నిర్వహణ, ఈ-ఫైలింగ్, డిజిటల్ సిగ్నేచర్, వివిధ విభాగాల మధ్య ఫైళ్ల కదలికలు, పౌర సేవల దరఖాస్తులను వేగంగా పరిష్కరించే విధానాలను క్లుప్తంగా వివరించారు. ఈ-ఆఫీస్ విధానంతో కార్యాలయ పరిపాలనలో పారదర్శకత పెరుగడంతో పాటు ఫైళ్ల పురోగతిని సులభంగా ట్రాక్ చేసే సౌలభ్యం, ప్రజల సేవలు మరింత వేగవంతం అవుతాయని శిక్షణలో ఉద్యోగులకు తెలిపారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణుమాధవ్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, పలు విభాగాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లపై భద్రతా బోర్డులు ఏర్పాటు చేయాలి

### రెండు బైకులు డికొని ఇద్దరికి గాయాలు

గొల్లపెల్లి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :
గొల్లపెల్లి మండలం వెంగాళాపూర్ గ్రామ చివర్లో తరుచు యాక్సిడెంట్ లు జరుగుతూనే వున్నాయి మొన్నటికి మొన్న పంజాబీ యువకుడు అరువెస్టర్ నడపడానికి వచ్చి ప్రమాదనికి గురాయడు ఒక్క యాడాది లోపల ఒకే జగలో మూడు యాక్సిడెంట్లు కవడం





గమనహారం తేదీ 14 బుధవారం రోజున మూల మలుపు వచ్చే సరికి వచ్చే వాహనం కనిపియ్యక రెండు దిచక్ర వాహనాలు ఓటికోటి గుద్దుకొని ఇద్దరు వాహనదారులు గాయల పాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు ఈ రోడు మార్గాన వెళ్ళే వాహనాలు రాపల్లి ఇశ్రజ్ పల్లి శేకల్ల వెల్గటూర్ గ్రామాల ప్రజలు వస్తు పోతుంటారు ఇ యాక్సిడెంట్లను చూసి రావాలంటేనే బయపడ్తున్నారు ఇది ఇలాగే అధికారులు వొదిలేస్తే వచ్చే నవంబర్ మాసంలో గొల్లపెల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో దొంగ మల్లన్న జాతర ప్రారంభం కానుంది ఇదే రోడు మార్గాన రాద్దిగా కార్లు బైకులు రావడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు రోడ్లపై ప్రమాదాల నివారణకు, వాహనదారుల భద్రత కోసం రహదారి భద్రతా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రమాదకర మలుపులు, ప్రధాన రహదారులు, గ్రామాల కూడళ్లు, పాఠశాలల సమీపంలో వేగ నియంత్రణ, ముందున్న మలుపు, నెమ్మదిగా వెళ్లండి, ప్రమాదకర ప్రాంతం వంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు రహదారులపై ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. రాత్రివేళల్లో ప్రయాణించే వారికి ప్రమాదాల ముప్పు మరింత ఎక్కువగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి అవసరమైన ప్రాంతాలను గుర్తించి భద్రతా బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా అధికార్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ప్రసూనాంబ బాధ్యతల స్వీకరణ

జగిత్యాల, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఎన్. ప్రసూనాంబ బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయంలో డిప్యుటేషన్‌పై విధులు



నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీ పై జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమితులై నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే.వై. ప్రసాద్ కలెక్టరేట్ ఏవో కిషన్ మరియు కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## శివాకేశవ ఆలయంలో శ్రీ మహా చండి అవతారంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

ముస్తాబాద్, అక్టోబర్ 14( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శివాకేశవ ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ మహా చండి అవతారంలో దర్శనమిస్తున్న శ్రీ దుర్గామాతను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా అమ్మవారికి భక్తితో పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంచం నర్సింలు, దొరగొల్ల బాలయ్య, తాళ్ల రాజు, బండారి సత్తయ్య తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# కోరుట్ల పోలీస్ సారథిగా కొమ్ము తిరుపతి

**నూతన సీఐగా బాధ్యతల స్వీకరణ**

**కరీంనగర్ సీపీసీ నుంచి కోరుట్లకు.. మల్టీ జోన్ కార్యాలయానికి లక్ష్మీనారాయణ**

**నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై కొత్త సీఐకి కీలక బాధ్యతలు**

**ఫిర్యాదులపై సత్వర స్పందన.. మహిళల భద్రత, ట్రాఫిక్‌పై ప్రజల ఆకాంక్షలు**

**ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆశాభావం**

కోరుట్ల, అక్టోబర్ 14 ప్రజాజ్యోతి:
కోరుట్ల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కొమ్ము తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. పోలీసు శాఖలో బదిలీల్లో భాగంగా కరీంనగర్ సీపీసీలో విధులు నిర్వహిస్తున్న ఆయనకు కోరుట్ల సర్కిల్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు కోరుట్ల సీఐగా పనిచేసిన లక్ష్మీనారాయణను మల్టీ జోన్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ మేరకు మల్టీ జోన్–1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. నూతన సీఐ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సర్కిల్ పరిధిలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై ఆయన కార్యాచరణ పట్ల స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. ప్రజలకు అందుబాటులో ఉంటూ మహిళల భద్రత, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

**ప్రజల భద్రతకు ప్రాధాన్యం:**

కోరుట్ల పట్టణంతోపాటు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడటం, నేరాలను నియంత్రించడం పోలీసు శాఖకు కీలకమైన బాధ్యతలు. పట్టణంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా పోలీసు వ్యవస్థ పనిచేయాలని స్థానికులు ఆశిస్తున్నారు. నూతన సీఐ తిరుపతి తన అనుభవంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ భద్రతపై భరోసా కల్పించాలని కోరుతున్నారు.

**అసాంఘిక కార్యకలాపాలపై నిఘా:**

అసాంఘిక కార్యకలాపాలు, చట్టవిరుద్ధ చర్యల నియంత్రణకు నిరంతర నిఘా అవసరం. నేరం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడంతోపాటు నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడం కూడా ముఖ్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమస్యాత్మక పరిస్థితులను గుర్తించి అప్రమత్తంగా వ్యవహరించడం, ప్రజల సమస్యలపై చట్టపరిధిలో చర్యలు తీసుకోవడం ద్వారా సర్కిల్‌లో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేయాలని ఆశిస్తున్నారు.

**ఫిర్యాదులపై సత్వర స్పందన:**

పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే ఫిర్యాదుల స్వీకరణ, వాటిపై స్పందన ఎంతో కీలకం. బాధితులు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా అనుకూల వాతావరణం ఉండాలని స్థానికులు కోరుతున్నారు. పోలీసు సేవలు ప్రజలకు అందుబాటులో ఉండటంతోపాటు ఫిర్యాదులను పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలని అభిప్రాయపడుతున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా పోలీసు శాఖకు అవసరమైన సమాచారం అందేందుకు కూడా అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.




**మహిళల భద్రత.. యువతకు అవగాహన:**

మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు యువతకు చట్టాలపై అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండేలా యువతను చైతన్యపరచడం, సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను సంప్రదించేలా భరోసా ఇవ్వడం అవసరమని అభిప్రాయపడుతున్నారు. ప్రజలు–పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆశిస్తున్నారు.

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి:**

కోరుట్ల పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతతోపాటు ట్రాఫిక్ నిర్వహణ కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రాఫిక్ నిబంధనల అమలు, రాకపోకల క్రమబద్ధీకరణపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నారు.

**కొత్త సీఐ కార్యాచరణపై ఆశలు:**

నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారంలో నూతన సీఐ కొమ్ము తిరుపతి సమర్థంగా పనిచేస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై స్పందించడం, చట్టాన్ని సమానంగా అమలు చేయడం ద్వారా పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచాలని కోరుతున్నారు. ఈ అంశాల్లో నూతన సీఐ చేపట్టే కార్యాచరణ కోసం పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**రైతులకు శాస్త్రీయ సూచనలు, సలహాలు అందించాలి**

**పంటలు ఎండి పోకుండా విద్యుత్ సరఫరా చేయాలి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆత్మ అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ సౌజన్యంతో నిర్వహించిన కిసాన్ మేళా–2026 కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతులకు అందించాల్సిన సహాయ సహకారాల పై వారు వివరించారు.
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో ఎదురయ్యే పరిస్థితులను రైతులు ముందుగానే అంచనా వేసుకొని పంటల సాగుపై ప్రణాళిక రూపొందించుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా ఉన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. రైతులు సంప్రదాయ పంటల సాగుతో పాటు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను కూడా పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సలహాలు, సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని పేర్కొన్నారు. నీటి లభ్యత, నేల స్వభావం, పంటకు అయ్యే పెట్టుబడి, మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రైతులకు సాగు సమయంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచించడం లో వ్యవసాయ శాఖ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించాలని, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో వస్తున్న ఆధునిక మార్పులను అందిపుచ్చుకొని,



శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాల మేరకు ప్రత్యామ్నాయ పంటల సాగును పరిశీలించాలని తెలిపారు. వ్యవసాయంలో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకొని, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. పంటల ఎంపిక నుంచి సాగు, ఎరువుల వినియోగం, చీడపీడల నివారణ, పంట కోత వరకు ప్రతి దశలో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా నూతన వంగడాలు, ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ అనుభవాలతో పాటు శాస్త్రవేత్తల సూచనలను సమన్వయం చేసుకుంటూ వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని ఎమ్మెల్యే కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను అనుసరించడం ద్వారా పంట నష్టాల ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులకు అవసరమైన సమాచారం సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వాతావరణ పరిస్థితులు, పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణకు సంబంధించిన సూచనలు అందించాలని తెలిపారు. రైతులు తమ భూముల స్వభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటలను సాగు చేయాలని పేర్కొన్నారు. పంటలు ఎండిపోకుండా, రైతులకు సాగు సమయంలో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ సరఫరా అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయానికి అవసరమైన సేవలు సకాలంలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షించాలని తెలిపారు. కిసాన్ మేళాల ద్వారా రైతులకు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనల ఫలితాలు, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఉత్తమ రైతులకు మరియు ఉత్తమ వ్యవసాయ అధికారులకు సన్మానం చేశారు. అనంతరం అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు ప్రతిజ్ఞ చేశారు.

**కిసాన్ మేళాలో వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన:**

కిసాన్ మేళాలో భాగంగా వ్యవసాయ రంగంలో చేపడుతున్న పరిశోధనలు, నూతన సాగు పద్ధతులు, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన వివిధ స్టాళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఆయా స్టాళ్లలో ప్రదర్శించిన వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానం గురించి సంబంధిత నిపుణులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పంటల సాగులో పాటించాల్సిన పద్ధతులు, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాల్సిన విధానం, నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సంరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. రైతులు తమ సందేహాలను నిపుణులను అడిగి తెలుసుకొని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను ఆచరణలో పెట్టాలని సూచించారు. కిసాన్ మేళా ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యవసాయాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఆర్థికంగా ఎదిగి కుటుంబ భవిష్యత్తుకు బాటలు వేయాలి

### బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవంలో ఎస్సై జ్యోతి

ముస్తాబాద్, అక్టోబర్ 14( ప్రజా జ్యోతి ):
మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ,




పురుషులకు దీటుగా ముందుకు సాగాలని ముస్తాబాద్ ఎస్సై జ్యోతి అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగినప్పుడే కుటుంబం బలోపేతం అవుతుందని, పిల్లల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రావణి బ్యూటీ పార్లర్‌ను ఎస్సై జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు గతంలో మాదిరిగా ఇంటికే పరిమితం కాకుండా తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకొని కష్టపడి పనిచేయాలన్నారు. కుట్టుమిషన్, మగ్గం పని, చీరలపై ప్రింటింగ్, బ్యూటీ పార్లర్ వంటి వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పురుషుల సంపాదనకు మహిళల ఆదాయం కూడా తోడైతే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు పిల్లల చదువులు, భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని తెలిపారు. మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి,



ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. శ్రావణి బ్యూటీ పార్లర్ యజమాని కూర శ్రావణి సంతోష్‌ను ఆదర్శంగా తీసుకొని మరింత మంది మహిళలు స్వయం ఉపాధి రంగాల్లోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. కష్టపడి పనిచేస్తూ తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని, ఆర్థిక స్వావలంబన సాధించి ఇతర మహిళలకు స్ఫూర్తిగా నిలవాలని ఎస్సై జ్యోతి సూచించారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు

కోనరావుపేట, అక్టోబర్.14(ప్రజాజ్యోతి)
కోనరావుపేట మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రితో పలు అంశాలపై చర్చించరూ. బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళల సమస్యలు, మహిళా సాధికారత, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలవడం ప్రాధాన్యత



సంతరించుకుంది. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మహిళలను రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులను చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మహిళా మోర్చా నాయకురాలు. తీగల జయశ్రీ, ఆధ్వర్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.
కేంద్ర మంత్రిని కలిసిన సందర్భంగా కోనరావుపేట మండలంలోని పార్టీ కార్యకలాపాలు, మహిళా మోర్చా కార్యక్రమాలు, స్థానిక సమస్యలు తదితర అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు.

ప్రజాజ్యోతి



### బేటీ బచావో బేటీ పడావో
## కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల జన్మోత్సవం

● 50 మంది బాలింతలకు బేబీ కిట్ల పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా సంక్షేమ అధికారి పాలేటి ప్రమీలా ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల జన్మోత్సవం (బేటీ జన్మోత్సవం) కార్యక్రమాన్ని బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతా శిశు కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ శ్రీజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన 50 మంది బాలింతలకు బేటీ జన్మోత్సవం కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో ఆడపిల్లలకు అవసరమైన దుస్తులు, టవల్స్, ఇతర నిత్యావసర వస్తువులతో పాటు పండ్లను కూడా అందించారు. ఆడపిల్లల జననాన్ని గౌరవిస్తూ, వారి పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం,బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం,సాధికారతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఆడపిల్లలు కుటుంబానికి,సమాజానికి గర్వకారణమని, బాలికల జననాన్ని ఆనందంగా స్వాగతించాలని, బాలికలకు సమాన అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బాలికల పట్ల వివక్షను తొలగించి, వారి ఆరోగ్యం, విద్య, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి. సమ్రీన్, జెండర్ స్పెషలిస్టులు పి. ప్రమీలా, ఆర్. వాసంతి, ఎస్ఎఫ్ఎల్ కె. సతీష్, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కొమినేని బాబు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్. ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ప్రత్యేక ఆధార్ నమోదు, అప్‌డేట్ క్యాంపులు

● జిల్లా విద్యాశాఖాధికారిణి వాసంతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, సాధారణ ప్రజల సౌకర్యార్థం ఈ దసరా సెలవుల్లో ప్రత్యేక ఆధార్ నమోదు, అప్‌డేట్ క్యాంపులను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి డి. వాసంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విద్యాధికారిణి తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులలో నూతన ఆధార్ నమోదుతో పాటు,విద్యార్థులకు అత్యంత కీలకమైన పెండింగ్ బయోమెట్రిక్ అప్‌డేట్లు, సాధారణ ప్రజలకు అవసరమైన ఇతర ఆధార్ సేవలు అందించబడతాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ, పెండింగ్ బయోమెట్రిక్ అప్‌డేట్లు ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని చేరవేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా విద్యాధికారిణి ఆదేశించారు. ఆధార్ సేవల కొరకు యుఐడిఎఐ నిర్ణయించిన ప్రామాణిక నిబంధనల ప్రకారమే రుసుములు వసూలు చేయాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారిణి హెచ్చరించారు. జిల్లాలోని విద్యార్థులు, తల్లిదండ్రులు,సాధారణ ప్రజలందరూ తమ సమీపంలోని మండల వనరుల కేంద్రం లేదా కేటాయించిన జూనియర్ కళాశాలల్లో సంప్రదించి ఈ దసరా సెలవుల్లో ఆధార్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజీవ్ కాలనీలో వీధి నంబర్లు ఏర్పాటు



సత్తుపల్లి అక్టోబర్14(ప్రజా జ్యోతి) మున్సిపాలిటీ పరిధిలో గల రాజీవ్ కాలనీ లో ఇంటి అడ్రస్ లో గుర్తించేందుకు కొత్తవారు ఇబ్బంది పడుతూ ఉండటంతో, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ ఆధ్వర్యంలో,7వ వార్డు కౌన్సిలర్ నసీమా షరీఫ్ సంయుక్తంగా వీధి నెంబర్లతోటి బోర్డులను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఇంటి అడ్రస్ లు తెలుసుకునేందుకు సులభతరమైన మార్గం కోసం వీధి నెంబర్లు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినామని, ఇకనుంచి అడ్రస్ కోసం ఇబ్బంది పడే అవసరం లేదని, ఈ విధంగా చేయడం పట్ల అడ్రస్ సులభతరం అవుతుంది కాబట్టి, కాలనీ వాసులందరూ ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధిలో రాజీవ్ కాలనీని ముందు ఉంచుతున్నారని,ఇదే అభివృద్ధి కావాలని వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామారావు, సారధి,స్వప్న, సూర్య,హమీద్,నజీర్, అబ్దుల్లా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### బాల ఆంజనేయ స్వామి ఆలయంలో
## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



రఘునాధపాలెం ప్రజాజ్యోతి రఘునాథపాలెం: మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయ స్వామి దేవస్థానంలో ధర్మకర్త, చైర్మన్ మందా బుచ్చిబాబు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అట్ల బతుకమ్మ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ వస్త్రధారణలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ చుట్టూ చేరి తెలంగాణ జానపద పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకలు మహిళల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంతో



పాటు భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా సాగాయి. ఈ కార్యక్రమంలో చావా సరోజినీ, తన్నీరు శ్రీనివాసరావు, సిరాపురపు సత్యబాబు, జంగాల నరసింహారావు, కన్నేటి పూర్ణయ్య, తకెళ్లపాటి లక్ష్మి, అక్కి వెంకటేశ్వర్లు, బోడ నాగేశ్వరరావు, తాళ్లూరి శ్రీమన్నారాయణతో పాటు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

## నేడు రేపు పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక శిబిరాలు

● ఓటర్ లిస్టులో పేరు ఉందో లేదో చూసుకోగలరు

● పేరు లేని వారు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 14 ,(ప్రజా జ్యోతి) రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈనెల 15బి 16 రెండు రోజుల పాటు జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ శిబిరాల సందర్భంగా సంబంధిత బూత్ స్థాయి అధికారులు తమ పోలింగ్ స్టేషన్లలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు, కావున, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ ఓటు వివరాలు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు నమోదు కానివారు ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు, అదేవిధంగా, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు కూడా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు, కావున, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ సమీపంలోని పోలింగ్ స్టేషన్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకొని, ఓటరు జాబితాలో తమ పేరు నమోదై ఉందో లేదో నిర్ధారించుకోవాలని కలెక్టర్ కోరారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - 1,58,144 మంది ఓటర్ల విచారణ పూర్తి

● ఫారం-6 పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కరించాలి

● గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి

● ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై వివిధ రాజకీయ పార్టీలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమం, ఎమ్మెల్సీ ఓటరు జాబితా నమోదుపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,75,841 నోటీసులకు గాను ఇప్పటివరకు 1,630 నోటీసుల పంపిణీ మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని 99.07 శాతం నోటీసుల పంపిణీ పూర్తయిందని తెలిపారు. 1,58,144 మందికి విచారణ పూర్తి చేశామని వెల్లడించారు. మిగిలిన విచారణలను నవంబర్ నాటికి పూర్తి చేయాలని, ఓటర్ల నుంచి స్వీకరించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫారం-6 దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కరించాలి. జిల్లాలో ఫారం-6కు సంబంధించి మొత్తం 6,435 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటి పరిష్కారంపై ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి వచ్చే వారంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు జిల్లాలో సుమారు 27 వేల మంది నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. గతంలో 84 వేల మంది ఓటర్లుగా నమోదయ్యారని పేర్కొన్నారు. ఈసారి కనీసం 2 లక్షల మంది గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నవంబర్ 6 ఓటరు నమోదు చివరి తేదీ కావడంతో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నమోదు ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించి, నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని అన్నారు. మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియపై సామాజిక మాధ్యమాలు,పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానళ్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అర్హులైన గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించి, ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఎ. రాజు, డిటి అన్సారీ, భారత రాష్ట్ర సమితి ప్రతినిధులు బి.వేణుగోపాల్, ఎం.రమేష్,ఏ.సతీష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు,భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, సీపీఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచానికి యువత సిద్ధంగా ఉండాలి

● మిస్ట్ కళాశాలలో పైతాన్ ప్రోగ్రాం

సత్తుపల్లి అక్టోబర్14(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులు పైతాన్ ప్రోగ్రామింగ్ ద్వారా సరికొత్త ఆవిష్కరణలు". "కోడ్ తాన్ ఏ2ఖ26 అనే ప్రోగ్రామింగ్ ను కోడ్ తంత్ర సంస్థ ద్వారా ఏర్పాటు చేశారు. కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న వివిధ విభాగాల విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం 10:00 గంటలనుండి రాత్రి 10:00గంటల వరకు ఏకధాటిగా పైతాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ ద్వారా కోడ్ తాన్ ఏ 2ఖ26 అనే ప్రోగ్రామ్ ను కోడ్ తంత్ర అనే ప్రైవేట్ సంస్థ- హైదరాబాద్ నుండి వచ్చిన ట్రైనర్స్ సిహెచ్. చైతన్య, ఐ.స్వాతి, పి. హర్ష, కే.సురేష్ ఆధ్వర్యంలో 265మంది విద్యార్థులకు నాలుగు దశలలో నిర్వహించినారు. ఈ కార్యక్రమములో ట్రైనర్స్ విద్యార్థులకు ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించటానికి కావలసిన నైపుణ్యాలను, పెంపొందించుకునే విధంగా వివిధ రకాల కోడింగ్ లాంగ్వేజ్లను(టెక్నికల్ స్కిల్స్) విద్యార్థులకు తెలియజేశారు. ఆ తర్వాత ట్రైనర్స్ నేర్పించిన కోడింగ్ లాంగ్వేజ్లను ఉపయోగించుకొని విద్యార్థులు చాలా తక్కువ సమయంలో, వివిధ రకాల ప్రాజెక్టులను రూపొందించుకున్నారు. ప్రాజెక్టుల రూపకల్పనలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని,విద్యార్థులకు సర్టిఫికెట్స్ బహుమతులను కళాశాల యాజమాన్యం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ తమ కళాశాలలో తరగతిగది బోధనతోపాటు,విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే విధంగా కోడ్ తంత్ర ద్వారా వివిధ కోడింగ్ లాంగ్వేజ్ లను నేర్పించడం జరిగిందని,తద్వారా వాళ్ళు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకున్న వెంటనే వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను పొందడం సులభం




అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, మదర్ తెరిసా విద్యాసంస్థల ప్రెసిడెంట్ చలసాని సాంబశివరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ భార్గవ్, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ పి. మారేశ్వరరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి. రాఘవ రాజు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి అమ్మవారు

కొత్తగూడెం కలెక్టరేట్ ,పాల్వంచ/ అక్టోబర్ 14 ,(ప్రజా జ్యోతి) పాల్వంచ మండల పరిధిలోని కెపి, జగన్నాధపురం గ్రామంలో కొలువుతీరిన పెద్దమ్మతల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం పెద్దమ్మ తల్లి అమ్మవారు చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ముందుగా ఆలయంలో ఆలయ అర్చకులు







అమ్మవారికి లక్ష్మీ గణపతి అనుస్థానములు, దేవ పారాయణం, నవగ్రహ జపములు, మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం లు, రుద్ర హోమం లాంటి ప్రత్యేక పూజలు వైభవపేతంగా నిర్వహించారు, మధ్యాహ్నం రెండు గంటలకు ప్రాంగణంలో నీ యజ్ఞశాలలో చండీ హోమం పూజా కార్యక్రమాన్ని, లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో గణపతి స్వామికి పంచామృత అభిషేకములు, కార్యసిద్ది గణపతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం సాయంత్రం 7,గంటలకు నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం అనంతరం కిన్నెర కళా సమితి ,వి కొండలరావు బృందం చే భక్తి గీతాలు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థికసాయం

● భద్రాచలం సీఐ పట్ల రాజు చేతుల మీదుగా అందచేత

భద్రాచలం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలానికి చెందిన వెంకటరమణ వైద్య చికిత్స నిమిత్తం వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించింది. ఇటీవల అస్వస్థతకు గురైన వెంకటరమణకు వైద్య చికిత్స చేయించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఆమె కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు, బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించాలని ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. ఈ మేరకు భద్రాచలం సీఐ పట్ల రాజు చేతుల మీదుగా వెంకటరమణ భర్త సోమయ్యకు రూ.10 వేల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి, అవసరమైన సహాయం అందించడంలో వసుధ ఫౌండేషన్ చొరవ చూపడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.




## మెడికల్ కాలనీలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

● గోండెల పద్మ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



భద్రాచలం, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మెడికల్ కాలనీలో నాలుగవ రోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలు జరుపుకునే ఈ పూల పండుగలో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటూ పండుగ శోభను మరింత పెంచుతున్నారు. గోండెల పద్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బతుకమ్మ వేడుకలు సంప్రదాయబద్ధంగా, సందడిగా కొనసాగుతున్నాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతిపై వారికున్న ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సంబరాల్లో మునిగిపోయారు. బతుకమ్మ పాటలతో మెడికల్ కాలనీ పరిసరాలు సందడిగా మారాయి. ఈ బతుకమ్మ సంబరాలు మహిళల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, మెడికల్ కాలనీలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండు పూలను పూజించి.. ప్రకృతిని ఆరాధించి.. తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే బతుకమ్మ పండుగ మెడికల్ కాలనీతో పాటు పలు కాలనీలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నింపుతోంది.

### భద్రాచలం శ్రీ సీతారామచంద్ర
## స్వామివారి ఉచిత అన్నదాన పథకానికి విరాళాలు

రూ. 2,01,121 విరాళంగా అందించిన భక్తులు





భద్రాచలం, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందించారు. రాజమండ్రికి చెందిన గుండా నాగేంద్ర వరప్రసాద్ దంపతులు, భద్రాచలం మెడికల్ కాలనీకి చెందిన చారుగుళ్ల గిరిధర్ కృష్ణ స్వామివారి అన్నదాన పథకానికి తమ వంతు సహకారంగా మొత్తం రూ. 2,01,121 విరాళంగా అందజేశారు. రాజమండ్రి (గోదావరి జిల్లా) వాస్తవ్యులైన గుండా నాగేంద్ర వరప్రసాద్ దంపతులు రూ. 1,00,000 విరాళంగా అందించగా, భద్రాచలం మెడికల్ కాలనీకి చెందిన చారుగుళ్ల గిరిధర్ కృష్ణ రూ. 1,01,121 విరాళంగా సమర్పించారు. శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్నప్రసాదం అందించేందుకు దేవస్థానం నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి భక్తులు అందిస్తున్న విరాళాలు ఎంతో దోహదపడుతున్నాయి. భక్తితో స్వామివారిని సేవిస్తూ, అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

### డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో కోర్సులు

### భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్

భద్రాచలం, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచి, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే లక్ష్యంగా ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో రెండో విడత నైపుణ్యా



భివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. బుధవారం తన ఛాంబర్‌లో శిక్షణ కార్యక్రమాల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ విడతలో డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ తదితర ఆధునిక కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. శిక్షణ ద్వారా యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వృత్తి నైపుణ్యాలు పెంపొందించి, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన గిరిజన యువతకు ఉచిత శిక్షణతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వైటీసీ మేనేజర్ నక్క శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు.. హక్కులపై అవగాహన పెంచుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి): బాలికలు తమ హక్కులు, భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ వేధింపులకు గురైతే భయపడకుండా తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం






అందించాలని, అవసరమైనప్పుడు షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం హనుమకొండలోని బాలసముద్రం కాళోజీ కళాక్షేత్రంలో బాలికా సంఘాలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీమ్స్ ఏసీపీ సదయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలికల భద్రత, మహిళా రక్షణ, వ్యక్తిగత అభివృద్ధి, సైబర్ నేరాలు, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ, కౌమార దశలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా అధిగమిస్తూ జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు మానసిక, భావోద్వేగ సమతుల్యతను కాపాడుకోవాలన్నారు. అవసరమైనప్పుడు షీ టీమ్స్ సహాయం పొందాలని తెలిపారు. సైకాలజిస్ట్ డాక్టర్ బారుపాటి గోపి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేకమైన సామర్థ్యాలు ఉంటాయని, వాటిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మానసిక అడ్డంకులను అధిగమించి లక్ష్యాలపై దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియాను విచక్షణతో వినియోగిస్తూ సైబర్ మోసాలు, వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎల్. రాధిక మాట్లాడుతూ, కౌమార దశలో కలిగే శారీరక, మానసిక మార్పులపై బాలికలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. బాలికల్లో భద్రతపై అవగాహన, సాధికారత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా పోలీసు శాఖ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని కమిషనర్ తెలిపారు. బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు సమస్యలను ధైర్యంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అడిషనల్ డీసీపీ బాలస్వామి, ఏసీపీలు సదయ్య, వెంకటరమణ, షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ సువర్ణ, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ ఓ. రమేష్, భరోసా కేంద్రం ఎస్ఐ కిరణ్మయి, షీ టీమ్స్ ఆర్ఎస్ఐ స్వాతి, ఎస్ఐ రామారావు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని తొమ్మిది మండలాలకు చెందిన బాలికలు, మెప్మా, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ముడుపులిస్తే అక్రమ నిర్మాణాలకు అండనా?

### గాజులరామారం సర్కిల్-57లో అనుమతుల్లేని సెల్లార్ నిర్మాణంపై ఆరోపణలు

### మహాదేవపురంలో గణేష్ మండపం ఎదురుగా భారీ నిర్మాణం..

### టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు

కుత్బుల్లాపూర్: అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): గాజులరామారం సర్కిల్–57 పరిధిలోని మహాదేవ పురం ప్రాంతంలో గణేష్ మండపం ఎదురుగా భారీ సెల్లార్ నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఆమోదించిన ప్రణాళిక ప్రకారమే పనులు సాగుతున్నాయా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంపై టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ?:** నిర్మాణ అనుమతులు, క్షేత్రస్థాయి పరిశీలనలు, నిబంధనల అమలును పర్యవేక్షించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం ఈ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారీ



సెల్లార్ నిర్మాణం జరుగుతున్నా అధికారులు గుర్తించలేదా? గుర్తించినా ఎందుకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ముడుపుల ఆరోపణల్లో నిజమెంత?:** టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందాయనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, వాటిని నిర్ధారించే ఆధారాలు బహిర్గతం కావాల్సి ఉంది. ఆరోపణల్లో వాస్తవమెంత? నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలి.

**నిబంధనలు అందరికీ సమానమేనా?:** అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు. మరి మహాదేవపురంలోని ఈ సెల్లార్ నిర్మాణంపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అనుమతులు పరిశీలించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ముడుపుల ఆరోపణల పైనా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి పారదర్శకతను నిరూపించాల్సిన అవసరం ఉంది.నిబంధన




లకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తారా? లేక ఫిర్యాదులకే పరిమితమవుతారా? అన్నది వేచి చూడాలి.

## వాటాలు కుదరకే

# నైనీ టెండర్ల రద్దు

మొదటిపేజీ తరువాయి..

పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. సింగరేణి కుంభకోణాల్లో కాంగ్రెస్, బీజేపీ కమీషన్లు పంచుకునేందుకు సంస్థను కొల్లగొడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. సింగరేణికి బకాయిపడ్డ రూ.60 వేల కోట్లను ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ కేటీఆర్ చేశారు. సింగరేణిలో నైనీ కుంభకోణాన్ని అడ్డుకున్నట్లు మంత్రి కోమటిరెడ్డి చెప్పారని, కుంభకోణం అడ్డుకోవడం వల్ల ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు మిగిలాయని చెప్పారని కేటీఆర్ తెలిపారు. రేవంత్‌రెడ్డి మింగుదామనుకుంటే కోమటిరెడ్డి కాపాడారట అన పేర్కొన్నారు. వాటాలు కుదరక కుంభకోణాలు వారే బయటపెట్టుకుంటున్నారని, నైనీ స్కామ్ అనగానే వాటాలు కుదరక టెండర్లు రద్దు చేశారని, సైట్ విజిట్ సర్టిఫికెట్ రూల్ పేరిట రూ.10 వేల కోట్ల స్కామ్ జరిగిందని వెల్లడించారు. సోలార్, జిలెటిన్ స్టిక్స్‌తో ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేశారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవకతవకలు జరిగాయని.. వాటాల విషయంలో ఒప్పందం కుదరకపోవడంతోనే టెండర్లు రద్దు అయ్యాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు ఆదా అయ్యాయని.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ అసలు పరిణామాలపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సంస్థను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించే అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఆయన ప్రశ్నించారు. బొగ్గు కొరత పేరుతో




పాటు మరో నాలుగైదు స్కామ్‌లు జరిగాయని, ఆధారాలతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశాం, గవర్నర్‌ను కలిశామని, సింగరేణి కార్మికుల జీవితాలు ఆగం చేస్తున్నారని విచారణ కోరామని పేర్కొన్నారు. సింగరేణి లాభాల్లో వాటాలను కొట్టేసింది కొడంగల్ కొండచిలువ అని, రెండేళ్లలో రూ.6,317 కోట్లు కాజేసి సింగరేణి అభివృద్ధి అంటూ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుల సొమ్ము దాచిపెట్టి దోచుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, దసరా బోనస్ కూడా గులాబీ దండు గర్జిస్తేనే కార్మికులకు వస్తున్నాయని, బోనస్ ఇవ్వకపోతే సింగరేణి పరిధిలోని ప్రతి మంత్రి, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. బొగ్గు లేని దామరచర్లలో ప్లాంటు ఎందుకు పెట్టారని సీఎం ప్రశ్నిస్తున్నారని, బొగ్గు లేని విజయవాడలో కాంగ్రెస్ ప్రభుత్వం థర్మల్ స్టేషన్ ఎందుకు పెట్టిందని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యాలతో ఉత్పత్తి కుప్పకూలవద్దని మరోచోట ఏర్పాటు చేస్తారని అన్నారు. సింగరేణికి మూడేళ్లుగా రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని ఆరోపించారు. మూడేళ్లలో చేసిన రూ.4.5 లక్షల కోట్ల అప్పులను ఏం చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీకి మాత్రం నెలనెలా ఈఎంఐ కడుతున్నారని, రాహుల్ గాంధీకి కప్పం కట్టేందుకు పైసలుంటాయని సింగరేణి కోసం లేవా అని నిలదీశారు. మూసీలో రూ.1.5 లక్షల కోట్ల కుంభకోణానికి డబ్బులుంటాయని తెలిపారు. సింగరేణిలో దొంగలను పట్టుకోవాలని సీఎంకు కిషన్‌రెడ్డి లేఖ రాశారని, ఒకరికొకరు కాపాడుకుని కమీషన్ల పంపకానికి సింగరేణిని కొల్లగొడుతున్నారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే అని ఇద్దరినీ వదిలిపెట్టే సమస్యే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపునకు స్పందించి సింగరేణి కార్మికులు సకల జనుల సమ్మెలో పాల్గొన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 42 రోజుల పాటు జరిగిన సమ్మెతో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిందని.. దాని ప్రభావం దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సరఫరాపై పడిందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్రను ఎప్పటికీ మరిచిపోలేమని చెప్పారు.ఇక ఇదే సింగరేణి కార్మిక గర్జన సభలో కేటీఆర్ సింగరేణి నిర్వహణ, టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ సింగరేణిని నిందించడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో సింగరేణి బొగ్గు ఉత్పత్తి 70 మిలియన్ టన్నులుగా ఉండేదని.. ప్రస్తుతం అది 58 మిలియన్ టన్నులకు తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, సంస్థ ప్రయోజనాల పరిరక్షణే తమ పోరాట లక్ష్యమని ఆయన తెలిపారు.

మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కొత్త లుక్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఇప్పటివరకు ఎక్కువగా క్లీన్ షేవ్‌తో కనిపించిన కేటీఆర్.. ఈసారి గడ్డం పెంచి కనిపించడంతో బీఆర్ఎస్ శ్రేణులు, కేటీఆర్ ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో కనిపిస్తున్నారు. ఇక ఇవాళ ఉదయం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి బయటికి వచ్చినపుడు.. గడ్డంతో ఉండటంతో చూసి అంతా షాక్ అయ్యారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో మొత్తం ఇప్పుడు కేటీఆర్ కొత్త లుక్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే.. రామగుండంలో నిర్వహించిన 'సింగరేణి కార్మిక గర్జన'కు బయల్దేరిన కేటీఆర్ కొత్త లుక్ చూసి పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే ఈ మార్పు వెనుక కారణాన్ని కూడా ఆయనే సరదాగా వెల్లడించారు. 'పోయేది గోదావరిఖనికే కదా.. సింగరేణికే కదా! ఆ మాత్రం ఉండాలే.. లేకపోతే నడవదు' అంటూ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. రామగుండం పర్యటనకు వెళ్తున్న సమయంలో కరీంనగర్ ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే సతీశ్ బాబు, గంగుల కమలాకర్ వంటి నేతలతో జరిగిన సంభాషణను గుర్తుచేసుకుంటూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఏందీ సంగతి.. గడ్డం పెంచినవ్?' అని గంగుల కమలాకర్ అడగ్గా.. తాను గోదావరిఖనికి, సింగరేణి ప్రాంతానికి వెళ్తున్నానని.. అందుకే ఆ మాత్రం గడ్డం ఉండాలని చెప్పినట్లు కేటీఆర్ వివరించారు. కేటీఆర్ కొత్త గడ్డం లుక్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. బీఆర్ఎస్ అభిమానులు దీనిని 'మాస్ లుక్' అంటూ ప్రశంసిస్తుండగా.. ప్రత్యర్థి పార్టీలకు చెందిన కొందరు నెటిజన్లు విమర్శలు, ట్రోల్స్ చేస్తున్నారు.

## స్టార్‌లింక్ గొర్రె తోలుతో ఉన్న తోడేలు

మొదటిపేజీ తరువాయి..

మంత్రిత్వ శాఖ పూర్తిగా తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీకి చెందిన ఆపరేషనల్ థింక్ ట్యాంక్ కుట్నీతి ఫౌండేషన్ ఒక పరిశోధన పత్రాన్ని విడుదల చేసింది. "భౌగోళిక రాజకీయ నియంత్రణ కోసం సాంకేతికత మదింపు" అనే పేరుతో ప్రచురించిన ఈ పత్రంలో భారత్‌కు కీలక సూచనలు చేసింది. స్టార్‌లింక్ శాటిలైట్ నెట్‌వర్క్ కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమే కాకుండా, అమెరికా భౌగోళిక రాజకీయ ప్రభావాన్ని విస్తరించడానికి ఒక సాధనంగా పనిచేస్తోందని హెచ్చరించింది. స్టార్‌లింక్ తనను తాను వెనుకబడిన ప్రజలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించే సంస్థగా చెప్పుకుంటున్నప్పటికీ, అది గొర్రె తోలు కప్పుకున్న తోడేలు లాంటిదని సదరు థింక్ ట్యాంక్ అభివర్ణించింది. ఇది అమెరికాకు చెందిన "గూఢచార, సైనిక, పారిశ్రామిక వ్యవస్థ"లాగా పనిచేస్తుందని పేర్కొంది. సింపుల్‌గా చెప్పాలంటే ఆర్థికంగా వెనుకబడిన దేశాలు సాంకేతికతపై ఆధారపడడాన్ని, అగ్రదేశాలు ఆయుధంగా మార్చుకోవడం అనే సిద్ధంతాన్ని తెరపైకి తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను ఎవరు నియంత్రిస్తారో, వారికి ఇతరులపై నిఘా పెట్టే శక్తి, నెట్‌వర్క్ సేవలను నిలిపివేసే హక్కూ రెండూ లభిస్తాయి. స్టార్‌లింక్ ఈ రెండు శక్తులను కలిపి ఒకే ప్లాట్‌ఫారమ్‌గా మార్చిందని సదరు థింక్ ట్యాంక్ పేర్కొంది. అమెరికా ఆధిపత్యానికి స్టార్‌లింక్ ఏ విధంగా సాయపడుతుందో ఈ థింక్ ట్యాంక్ నివేదిక వివరించింది. "ఉదాహరణకు, 'ఫైవ్ ఐస్' కూటమి నడుపుతున్న 'గ్లోబల్ సిగ్నల్స్ ఇంటెలిజెన్స్ అనాలసిస్ నెట్‌వర్క్' లాంటి అమెరికా గూఢచార కార్యక్రమాలకు స్టార్‌లింక్ ఉపయోగపడుతోంది. అలాగే వివిధ సిగ్నల్/కమ్యూనికేషన్ ఇంటెలిజెన్స్ ఆపరేషన్లలో స్టార్‌లింక్ కీలక పాత్ర పోషిస్తోంది. అంతరిక్షంలో ఉండే సెన్సార్లు, అధునాతన గ్రౌండ్ స్టేషన్ల ద్వారా స్థానిక ప్రభుత్వాల నియంత్రణ పరిధిని దాటి పనిచేస్తోంది. అంతేకాదు అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్), స్పేస్ ఫోర్స్, నేషనల్ రికనైసెన్స్ ఆఫీస్‌లతో స్టార్‌లింక్‌కు ఒప్పందాలు ఉన్నాయి. అంటే ఇది రెండు విధాలుగా ఉపయోగించగలిగే (డ్యూయెల్ యూజ్) సాంకేతికత. ఇది ఆయా దేశాల్లో వాణిజ్యం చేస్తుంది. అలాగే ఇది అమెరికా యుద్ధరంగ కమ్యూనికేషన్లను బలోపేతం చేయడానికి, క్షిపణులను ట్రాక్ చేయడానికి, కదిలే లక్ష్యాలపై నిఘా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ముఖ్యంగా అమెరికా, దాని మిత్రదేశాల రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా స్టార్‌లింక్ తన సేవలను నిలిపివేయడం లేదా పరిమితం చేయడం లాంటివి చేయవచ్చు. సింపుల్‌గా చెప్పాలంటే ఇది 'కిల్-స్విచ్' నమూనాగా పనిచేస్తుంది. ఒక వేళ దీనికి లైసెన్స్ ఇస్తే, అది ఆ దేశ ప్రజలను నేరుగా అమెరికా మౌలిక సదుపాయలతో అనుసంధానిస్తుంది. దీనిపై స్థానిక ప్రభుత్వాలకు నియంత్రణ ఉండదు" అని సదరు నివేదిక పేర్కొంది. స్టార్ లింక్ అనేది ఆయా దేశాల చట్టాలకు లొంగదని సదరు థింక్ ట్యాంక్ అభిప్రాయపడింది. లైసెన్సులు పొందకముందే సేవలను విక్రయించడం, నిబంధనలను వ్యతిరేకించడం దాని నైజమని పేర్కొంది. ఒక వేళ స్థానిక ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటే, సులువుగా లొంగిపోవడం స్టార్‌లింక్ నైజమని ఆరోపించింది. దీనికి బ్రెజిల్‌ను ఒక ఉదాహరణగా పేర్కొంది. 2024లో ఓ చట్టపరమైన వివాదం కారణంగా బ్రెజిల్ సుప్రీం ఫెడరల్ కోర్టు స్టార్‌లింక్ ఆస్తులను, బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసింది. ఆ తర్వాత వాటిని పునరుద్ధరించిందని వెల్లడించింది. ఒకవేళ స్టార్‌లింక్ భారతదేశంలోనికి ప్రవేశిస్తే, అది దేశ సాంకేతిక సార్వభౌమాధికారికి, స్వదేశీ స్పేస్ ఇండస్ట్రీ స్థిరత్వానికి ప్రత్యక్ష ముప్పుగా మారుతుందని థింక్ ట్యాంక్ హెచ్చరించింది. ప్రస్తుతం భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ.67వేల కోట్లు (8 బిలియన్ డాలర్లు)గా ఉంది. ఇది ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో 2-3 శాతం వరకు ఉంటుంది. రానున్న దశాబ్దంలో ఇది ఏకంగా 5రెట్లు పెరిగి 40-45 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా. పైగా 2030 నాటికి ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో మనది 8 శాతం ఉండాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసమే ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తోంది. ఇలాంటి తరుణంలో భారతదేశానికి సంబంధించి, శాటిలైట్ టెర్మినల్ స్థాయి నియంత్రణ దేశం వెలుపల ఉంటే, అది భారత భద్రత నిర్ణయాలను తీవ్రంగా ప్రభావితం చేసే ఒక ఆయుధంగా మారుతుంది" అని సదరు థింక్ ట్యాంక్ తీవ్రంగా హెచ్చరించింది. ఈ సమస్యకు పరిష్కారంగా, భారత్ మరింత రక్షణాత్మక విధానాన్ని అవలంబించాలని థింక్ ట్యాంక్ కుట్నీతి ఫౌండేషన్ సూచించింది. విదేశీ శాటిలైట్ సర్వీస్ ఆపరేటర్ల కోసం కఠినమైన, రాజీలేని లైసెన్స్ విధానాన్ని విధించాలని కోరింది.

## అక్టోబర్ 16న 'తిరంగా' నిరసన..

### ఆందోళనకు అభిజీత్ దీప్కే పిలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి): తమ పార్టీ సహ కన్వీనర్లు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 16న ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో త్రివర్ణ పతాక ప్రదర్శన నిర్వహించనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. దేశభక్తులంతా జాతీయ జెండాలతో సెంట్రల్ పార్క్‌కు రావాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో విడుదల చేసిన వీడియో సందేశంలో ఈ నిరసనకు 'లెహ్రావో దో తిరంగా' అని పేరు పెట్టినట్లు దీప్కే తెలిపారు. కేవలం త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించినందుకే సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. అక్టోబర్ 16న సాయంత్రం 5 గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌కు జాతీయ జెండాలతో చేరుకోవాలని కోరారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం నేరం కాదని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెబుతామని అన్నారు. ఢిల్లీకి రాలేని వారు తమ ప్రాంతాల్లో తిరంగా మార్చ్‌లు నిర్వహించాలని దీప్కే విజ్ఞప్తి చేశారు. జాతీయ జెండా తమ గర్వకారణమని, దాన్ని ప్రదర్శించడం నేరం కాదనే సందేశాన్ని అందించాలని కోరారు. ఈ నిరసన తర్వాత తనను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని, అయినా ఆందోళన చెందడం లేదని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తానని స్పష్టం చేశారు. మరోవైపు, జంతర్ మంతర్‌లోకి అక్రమంగా ప్రవేశించిన కేసులో సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలకు బుధవారం ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. సీజేపీకి చెందిన మరో నేత అజింక్య షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు. దాస్‌ను తీహార్ జైలులోని రెండో నంబర్ జైలులో, రంకాను నాలుగో నంబర్ జైలులో వేర్వేరుగా ఉంచినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. ముగ్గురు సీజేపీ సభ్యులను జంతర్ మంతర్‌లోకి చొరబడినందుకు ముందస్తు నిర్బంధంలోకి తీసుకున్నారు. జంతర్ మంతర్‌ను నిరసనలకు కేటాయించిన అధికారిక ప్రదేశాల జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపినందుకు అరెస్టయిన కాక్రోచ్ జనతా పార్టీ నేతలకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతుగా నిలిచారు.



శాంతియుతంగా నిరసన తెలుపుతూ జాతీయ జెండాను ఎగురవేయడం నేరం కాదని, ఇందుకోసం యువతను జైల్లో పెట్టడం పిరికిపంద చర్య అని ఆయన తీవ్రంగా విమర్శించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ... నిరసన ప్రదేశం కాదని ఇటీవల ప్రకటించిన జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారనే ఆరోపణలపై సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం వారిని కోర్టులో హాజరుపరచగా... న్యాయస్థానం వారికి ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. గతంలో ఒకసారి అరెస్టయి, శాంతి ఒప్పందం (పీస్ బాండ్)పై సంతకం చేసి విడుదలైన వీరు... ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించినందున కస్టడీకి పంపినట్లు పోలీసులు తెలిపారు. వీరితో పాటు అరెస్టయిన అజింక్యా షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు. ఈ అరెస్టులపై రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "జంతర్ మంతర్ భారత ప్రజలది. దానిని మేం తిరిగి స్వాధీనం చేసుకుంటాం. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి.. అందరిదీ ఒకే లక్ష్యం. అదే పౌరుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ" అని పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు అరవింద్ కేజ్రీవాల్, ఎంకే స్టాలిన్, అభిషేక్ బెనర్జీ, ఆదిత్య థాకరే వంటి పలువురు విపక్ష నేతలు కూడా ఈ అరెస్టులను ఖండించారు. తమకు మద్దతు ప్రకటించినందుకు రాహుల్ గాంధీకి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ధన్యవాదాలు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967